TEL: T/TG/ 2024/0814

# మన వెలుగు

ప్రతి వార్త ప్రజల వైపు తెలుగు దినపత్రిక

MANA VELUGU TELUGU DAILY

విలేఖరులు కావలెను...

మన వెలుగు తెలుగు దినపత్రికకు
ఆంధ్రప్రదేశ్, తెలంగాణ లోని అన్ని జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్లు
మరియు నియోజకవర్గ,మండలవారిగా విలేఖరులు కావలెను,
తెలుగు భాష మీద కనీస అవగాహన కలిగివుండి, వార్తలు
రాయగలిగిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును..

మరిన్ని వివరాలకు సంప్రదించండి...

నెట్ వర్క్ ఇంచార్జి సెల్ : 9533397954

పబ్లిషర్: హైదరాబాద్ | సంపుటి : 01 | సంచిక : 97 | శుక్రవారం 29-11-2024 | పేజీలు : 5 | వెల :4/-



- విద్యార్థుల కంచాలలో విష ఆహారం
- బాధ్యులపై వేటు వేయాలని కలెక్టర్లకు రేవంత్ ఆదేశం... పాఠశాలలు, గురుకులాలను తరచూ తనిఖీ చేయాలి..
- విద్యార్థులకు పరిశుభ్ర వాతావరణంలో పౌష్టికాహారం అందజేయాలి..
- జిల్లాల కలెక్టర్లకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశం..
- వసతిగృహాల్లో తరచూ ఘటనలో చోటుచేసుకోవడంపై సీఎం ఆగ్రహం..
- బాధ్యులైన వారిపై వేటు వేయాలని ఆదేశాలు..

# విద్యార్థులను కన్న బిడ్డల్లా చూడాలి

**హైదరాబాద్ :** రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ పాఠశాలలు, వసతిగృహాలు, గురుకుల పాఠశాల్లలో విద్యార్థులను కన్న బిడ్డల్లా చూడాలని, వారికి పరిశుభ్రమైన వాతావరణంలో పౌష్టికాహారం అందించడంలో ఎటువంటి అలక్ష్యానికి తావు ఇవ్వవద్దని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జిల్లా కలెక్టర్లకు సూచించారు. విద్యార్థులకు అందించే ఆహారానికి సంబంధించి చోటుచేసుకుంటున్న ఘటనలపై ముఖ్యమంత్రి పలుమార్లు సమీక్షించారు. కలెక్టర్లు తరచూ పాఠశాలల, వసతిగృహాలు, గురుకుల పాఠశాలలను తనిఖీ చేయాలని.. అనంతరం అందుకు సంబంధించిన నివేదికలను సమర్పించాలని సీఎం కలెక్టర్లను ఆదేశించారు. పలుమార్లు ఆదేశాలు ఇచ్చినా పొరపాట్లు చోటుచేసుకుంటుండంపై సీఎం ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థులకు ఆహారం అందించే విషయంలో ఉదాశీనంగా వ్యవహరించే అధికారులు, సిబ్బందిపై చర్యలు తప్పవని సీఎం హెచ్చరించారు. విద్యార్థులకు ఆహారం అందించే విషయంలో ఎవరైనా నిర్లక్ష్యంగా వ్యవహరించినట్లు రుజువైతే వారిని ఉద్యోగాల నుంచి తొలగించేందుకు వెనుకాడమని సీఎం స్పష్టం చేశారు.విద్యార్థులకు మంచి విద్య అందించాలనే ఉద్దేశంతో వేల సంఖ్యలో ఉపాధ్యాయుల నియామకాలు చేపట్టడంతో పాటు వారికి పౌష్టికాహారం అందించేందుకు డైట్ ఛార్జీలు పెంచిన విషయాన్ని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి గుర్తు చేశారు.. విద్యార్థుల విషయంలో తాము సానుకూల నిర్ణయాలు తీసుకుంటున్నప్పటికీ కొందరు ప్రభుత్వాన్ని అప్రతిష్టపాలు చేసేందుకు ప్రయత్నిస్తున్నారని, అటువంటి శక్తుల విషయంలో కఠినంగా వ్యవహరిస్తామని, బాధ్యులైన వారిని చట్టప్రకారం శిక్షిస్తామని ముఖ్యమంత్రి హెచ్చరించారు. వసతిగృహాల్లో ఆహారం విషయంలో కొందరు ఉద్దేశపూర్వకంగా పుకార్లు సృష్టించడంతో పాటు లేని వార్తలను ప్రచారం చేస్తూ విద్యార్థుల తల్లిదండ్రుల్లో భయాందోళనలు సృష్టిస్తున్నారని... వారిపైనా కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు.

## దటీజ్ 'పవర్ స్టార్' ఏపీ ప్రయోజనాలే

# ప్రాధాన్యంగా ఢిల్లీ టూర్



**అమరావతి :** దేశవ్యాప్తంగా అందరి కళ్ళూ ఏపీ డిప్యూటీ సీఎం కొణిదెల పవన్ కళ్యాణ్ వైపే చూస్తోన్నాయి. మహారాష్ట్రలో విజయం తరువాత బీజేపీ కొత్త వ్యూహాలకు పదును పెట్టే సమయాన పవన్ ఢిల్లీలో అడుగుపెట్టడం సరికొత్త ప్రాధాన్యతను సంతరించుకుంది. ఈక్రమంలోనే ఎన్డీఏలో భాగస్వామిగా ఉన్న పవన్ ఢిల్లీలో ప్రధాని మోదీతో ప్రత్యేకంగా సమావేశమై సుమారు అర్ధగంటకు పైగానే చర్చించారు. ఎన్డీఏ భవిష్యత్ రాజకీయ వ్యూహాల్లో పవన్ పాత్ర కీలకం కానుందనే అంచనాలతో ఈ భేటీ ఆసక్తిని పెంచుతోంది. రాష్ట్ర ప్రయోజనాల్ని దృష్టిలో ఉంచుకుని ఢిల్లీ పర్యటించిన పవన్ కృషిని విశ్లేషకులు, మేధావులు మెచ్చుకుంటున్నారు. ఈ సందర్భంలో గత పాలకుల ఐదేళ్ళ పాలనలో అప్పటి సీఎం ఢిల్లీ వెళ్ళిన ప్రతీసారీ రాష్ట్ర ప్రయోజనాలను పక్కనబెట్టి.. వ్యక్తిగత ప్రయోజనాలకే సమయాన్ని కేటాయించినట్లు గుర్తుచేసుకోవడం గమనార్హం. మరోవైపు మోదీ ఏపీ అభివృద్ధి ముఖచిత్రం మార్చేందుకు పవన్ కళ్యాణ్ చొరవను అభినందిస్తూ భుజం తట్టారు. మహారాష్ట్రలో ఎన్డీఏ మహాయుతి గెలుపు 'పవన్' ప్రభంజనంతోనే సాధ్యమైందని.. సూపర్ ఆంధీ ప్రభావాన్ని మరోమారు దేశం మొత్తం చూసిందన్నారు. ఏపీ అభివృద్ధికి కేంద్రం అన్నిరకాలుగా అండగా ఉంటుందని మోదీ స్వయంగా పవన్‌కి హామినివ్వడం గమనార్హం.పవన్ కల్యాణ్ ఢిల్లీ పర్యటన బిజీగా చాలా అర్థవంతంగా జరిగింది. రెండు రోజుల పర్యట నలో భాగంగా పలువురు కేంద్ర మంత్రులతో పవన్ సమావేశమయ్యారు. ఏపీకి సంబంధించిన అంశాల పైన చర్చలు చేశారు. పర్యాటకం, జల్ జీవన్ మిషన్ ప్రాజెక్టులపై కేంద్ర మంత్రులకు పలు విజ్ఞాపనలు అందజేశారు. ఎన్డీఏ భాగస్వామ్య పక్ష నేతగా పవన్ కు కేంద్రం మంత్రుల నుంచి సానుకూల స్పందన కనిపించింది. పవన్ అభ్యర్ధనల పైన కేంద్ర మంత్రులు పలు అంశాలపై వెంటనే స్పందించి ఆమోదం తెలిపారు. గ్రామీణ రోడ్ల అభివృద్ధికి చేయూతనివ్వాలని, జలజీవన్ మిషన్ గడువు పొడిగించాలని, ఏపీలో పర్యాటకాభివృద్ధికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్‌తోనూ మర్యాదపూర్వకంగా సమావేశమయ్యారు. తొలిరోజు పర్యటనలో పర్యాటక, సాంస్కృతికశాఖ మంత్రి గజేంద్రసింగ్ శెకావత్ దృష్టికి పవన్ కల్యాణ్ ఏడు అంశాలను తీసుకెళ్లారు. కేంద్ర పర్యాటక శాఖ 'స్పెషల్ అసిస్టెన్స్ టూ స్టేట్ క్యాపిటల్

మిగతా 2లో



ఏమందీ గర్వకారణం.. నిత్యం వాయిదాలతోనే

# సభా సమరం

- మూడో రోజూ పార్లమెంట్ సమావేశాలలో అదాని రచ్చ
- వెనక్కి తగ్గని విపక్షాలు.. పట్టు వీడని ప్రభుత్వం
- రెండు సభలో రేపటికి వాయిదా

**న్యూఢిల్లీ :** న్యూఢిల్లీ – పార్లమెంట్ శీతాకాల సమావేశాలు ప్రారంభమై నేటికి మూడు రోజులైంది. మూడు రోజుల నుంచి ఉభయసభలను అమెరికాలో అదానీ సంస్థపై కేసుల అంశం కుదిపేస్తుంది. అదానీ సంస్థపై కేసుల గురించి చర్చించాలని ప్రతిపక్షాలు పట్టుబడుతున్నాయి. దాంతో సభలు వాయిదాపడుతూ వస్తున్నాయి. గురువారం కూడా ప్రతిపక్షాల ఆందోళనల నడుమ ఉభయసభలు రేపటికి వాయిదాపడ్డాయి.

**రాజ్యసభలో...** ఈ క్రమంలో పెద్దల సభను రేపటికి వాయిదా వేసే ముందు రాజ్యసభ ఛైర్మన్, ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌కర్ ప్రతిపక్ష సభ్యులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ఛాంబర్ కేవలం చర్చలకు వేదిక కాదని, అంతకంటే ఎక్కువని, సభ ప్రతిష్ఠను దిగజార్చే చర్యలకు పూనుకోవద్దని ధన్‌కర్ మండిపడ్డారు.

పార్లమెంట్‌లో ప్రజల ఆకాంక్షలు నెరవేర్చడంపై చర్చలు జరగాలని అన్నారు. పార్లమెంటరీ వివాదం ప్రజాస్వామ్యాన్ని బలహీనం చేస్తుందని అసహనం వ్యక్తం చేశారు.

**లోక్ సభలోనూ...** ప్రశ్నోత్తరాల కార్యక్రమం ప్రారంభమైన వెంటనే అమెరికాలో అదానీ సంస్థపై కేసుకు సంబంధించి చర్చ చేపట్టాలని కాంగ్రెస్ సహా ప్రతిపక్షాలు డిమాండ్ చేయడంతో లోక్ సభలో గందరగోళం నెలకొంది. దాంతో ముందుగా మధ్యాహ్నం 12 గంటల వరకు వాయిదా వేశారు. మధ్యాహ్నం 12 గంటలకు సభలు పునః ప్రారంభమైన తర్వాత కూడా

మిగతా 2లో



2

# బంగాళాఖాతంలో తుఫాన్

- ఏపీలో పలు జిల్లాలకు రెడ్ అలెర్ట్ జారీ



# ఫుడ్ పాయిజన్‌లో కుట్రకోణం

- నిగ్గు తేలుస్తామంటున్న మంత్రి సీతక్క
- త్వరలోనే నిజాలు వెలుగులోకి వస్తాయన్న మంత్రి
- అధికారులుంటే వారిపై చర్యలు తీసుకుంటాం
- రాజకీయనేతలుంటే అరెస్ట్ చేస్తాం..
- ఇథనాల్ పరిశ్రమ అనుమతి పాపం బిఆర్ఎస్ దే
- అప్పుడేమో అనుమతులిచ్చి ఇప్పుడోమో ఆందోళనలు చేస్తున్నారు

2

# ప్రియాంక గాంధీ అను నేను..

- లోక్‌సభలో ఎంపీగా ప్రమాణ స్వీకారం
- ప్రమాణం చేయించిన స్పీకర్ ఓం బిర్లా
- చేతిలో రాజ్యాంగం పుస్తకంతో ప్రమాణం
- పార్లమెంట్‌లో కనిపించనున్న సోనియా, రాహుల్, ప్రియాంక



2

## తమ్ముడి కర్మక్రియల్లో

# చంద్రబాబు



2లో

## శ్రీవారి సన్నిధిలో

# మంత్రి ఆనం



2లో

## రైతులకు పంగనామాలు పెట్టినందుకా విజయోత్సవాలు

# కాంగ్రెస్ సర్కార్ పాలనపై కెటిఆర్ ఆగ్రహం



2లో

## రాజ్యసభకు

# మెగా బ్రదర్ నాగబాబు!



2

మన వెలుగు
ప్రతి వార్త ప్రజల కోసం తెలుగు దినపత్రిక
MANA VELUGU TELUGU DAILY
శుక్రవారం 29 నవంబర్ 2024

# దటీజ్ 'పవర్ స్టార్' ఏపీ ప్రయోజనాలే ప్రాధాన్యంగా ఢిల్లీ టూర్

ఇన్వెస్టిమెంట్ ప్యాకేజీ కింద రాష్ట్రం ప్రతిపాదించిన గండికోట, అఖండ గోదావరి, సూర్యలంక బీచ్‌లకు 250 కోట్లు వెంటనే విడుదల చేయాలని కోరారు. అరకు, లంబసింగిల్లో ఎకో టూరిజం, ఎడ్వెంచర్ కేటగిరీలోకి వచ్చే పర్యాటక ప్రాజెక్టులు అభివృద్ధి చేయాలన్నారు.గోదావరి బ్యాక్ వాటర్‌లో హౌస్‌బోట్లు, నది తీరంలో చక్కటి వసతి ఏర్పాట్లతో కోనసీమ అభివృద్ధికి చేయూతనివ్వాలన్నారు. ప్రముఖ శైవక్షేత్రం శ్రీశైలాన్ని ఆధ్యాత్మిక, సాంస్కృతిక పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దాలని విజ్ఞప్తి చేశారు.

కేంద్ర ప్రభుత్వ 'ప్రసాద్' పథకంలో అరసవల్లి, మంగళగిరి ఆలయాలను చేర్చాలని విజ్ఞప్తి చేశారు.

అమరావతిలో నిర్మించతలపెట్టిన అత్యాధునిక పర్యాటక భవన్‌కు కేంద్ర పర్యాటక శాఖ ఎంవోటీగా 80 కోట్లు విడుదల చేయాలన్నారు. కేంద్ర ప్రభుత్వ గ్లోబల్ పర్యాటక మార్కెటింగ్‌లో ఏపీని తప్పనిసరిగా ప్రమోట్ చేయాలని కోరారు. పర్యాటక రంగంలో విద్యార్థులకు నైపుణ్యాలను అందించేలా జాతీయ పర్యాటక విశ్వవిద్యాలయాన్ని ఏపీలో నెలకొల్పాలని వినతిపత్రం అందించారు. రాష్ట్రంలో బ్లూఫాగ్ బీచ్‌లు పెంచడానికి కేంద్రం నిధులిచ్చి సహకరించాలని కోరారు.

గ్రామీణ రహదారుల అభివృద్ధి :తర్వాత కేంద్ర జల్‌శక్తి శాఖ మంత్రి సీఆర్‌పాటిల్‌ను కలిసి ఏపీలో జల్‌జీవన్ మిషన్ పథకం అమలు కాలాన్ని 2027 వరకు పొడిగించాలని కోరారు.

2019-24 మధ్య అందించిన కనెక్షన్లలో కుళాయిల సామర్థ్యం, నీటి నాణ్యత అంశంలో ఇటీవల సర్వే నిర్వహించినట్లు కేంద్రమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. 29.79 లక్షల కుటుంబాలకు కుళాయి కనెక్షన్లు అందలేదని, 2.27 లక్షల పంపులు పని చేయడం లేదని గుర్తించినట్లు చెప్పారు.గత వైఎస్సార్సీపీ ప్రభుత్వం మ్యాచింగ్ గ్రాంట్ ఇవ్వకపోవడం వల్ల ఈ పథకంలో 2 వేల కోట్ల రూపాయలే ఏపీ వాడుకుందని, ఇంకా 16 వేల కోట్లు వాడుకోవాల్సి ఉందన్నారు. ఆ నిధులు ఉపయోగించుకోవడానికి సహకరించాలని కోరారు.

తర్వాత ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌తో భేటీ అయిన పవన్ ఏపీలో గ్రామీణ రహదారుల అభివృద్ధికి ఏషియన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంక్ నుంచి తీసుకునే రుణంలో వెసులుబాట్లు కల్పించాలని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌కు విజ్ఞప్తి చేశారు. ఏఐఐబీ నుంచి తీసుకున్న రుణానికి ప్రాజెక్టు గడువును రహదారి ప్రాజెక్ట్ పూర్తి చేసేందుకు ఇచ్చిన గడువును 2026 డిసెంబర్ వరకు పొడిగించాలని కోరారు.

ఇందుకోసం బిల్లులు రీయింబర్స్‌మెంట్ పద్ధతిలో కాకుండా ముందుగానే చెల్లించాలని విజ్ఞప్తి చేశారు.

ఏఐఐబీ గతంలో ఒప్పుకున్న ప్రకారం 3 వేల 834.52 కోట్ల రూపాయలు మంజూరు చేసేలా చూడాలని విన్నవించారు

**లాతూరు నుంచి తిరుపతికి రైలు**

పిఠాపురంలో రైల్వే లెవెల్ క్రాసింగ్ స్థానంలో ఆర్వోబీని ప్రధానమంత్రి గతిశక్తి కార్యక్రమం ద్వారా మంజూరు చేయాలని రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్‌ను కలిసి కోరారు. పిఠాపురంలోని శ్రీపాద వల్లభస్వామి దేవాలయానికి విచ్చేసే భక్తుల సౌకర్యార్థం నాందేడ్ %-% సంబల్పూర్ నాగావళి ఎక్స్‌ప్రెస్, నాందేడ్- విశాఖపట్నం సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్, విశాఖపట్నం- సాయినగర్ షిర్డీ ఎక్స్‌ప్రెస్, ఏపీ ఎక్స్‌ప్రెస్‌లకు పిఠాపురంలో హాల్ట్ ఇవ్వాలని కోరారు. ఇటీవల ఎన్నికల ప్రచారంలో మహారాష్ట్ర ప్రజలకు హామీ ఇచ్చిన విధంగా లాతూరు నుంచి తిరుపతికి రైలు ప్రారంభించాలని విజ్ఞప్తి చేశారు.

**- 2021 నుంచి నిధులు అందలేదు**

జాతీయ ఉపాధి హామీ పథకంలో భాగంగా నిర్మిస్తున్న సీసీ రోడ్లు, డ్రెయిన్లు, అంగన్‌వాడీ, వ్యవసాయ ఉత్పత్తుల గిడ్డంగులు, మహిళా స్వయం సహాయక సంఘాల భవనాలకు అంచనా వ్యయం నిధులను పెంచాలని కేంద్ర గ్రామీణాభివృద్ధి మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్‌కు పవన్ విజ్ఞప్తి చేశారు. గ్రామీణ సడక్ యోజన కింద గ్రామాల్లోని అంతర్గత దారులు కూడా బాగు చేసుకునేందుకు అవకాశం కల్పించాలన్నారు. 100 జనాభా దాటిన గ్రామాలకు సైతం అనుసంధాన రోడ్లు వేసుకునేందుకు పథకంలో చోటు కల్పించాలన్నారు. రాష్ట్రీయ గ్రామ్ స్వరాజ్ అభియాన్ ప్రోగ్రాం కింద కేంద్రం నుంచి రాష్ట్రానికి 2021 నుంచి నిధులు అందలేదని, వాటిని వెంటనే విడుదల చేయాలని కేంద్ర పంచాయతీరాజ్ మంత్రి రాజీవ్‌రంజన్‌సింగ్‌ను పవన్ కోరారు.

**రూ.113.751 కోట్లు విడుదలకు కేంద్ర ఉత్తర్వులు**

ఆంధ్రప్రదేశ్ లో పర్యాటక అభివృద్ధికి నూతనోత్తేజం వచ్చింది. తొలిరోజు ఢిల్లీ టూర్ లో కేంద్ర పర్యాటక శాఖ మంత్రి గజేంద్రసింగ్ షెకావత్ ను కలిసిన పవన్ కళ్యాణ్ 'సాస్కి %-% 2024-25(స్పెషల్ అసిస్టెన్స్ టూ స్టేట్ ఫర్ కేపిటల్ ఇన్వెస్ట్మెంట్)' పై విజ్ఞాపన పత్రం అందించారు. దీనిపై వెంటనే స్పందించిన మంత్రి షెకావత్ ఏపీ పర్యాటక రంగానికి ఊతమిస్తూ 'సాస్కి' పథకానికి తొలి విడతగా రూ. 113.751 కోట్లు (66శాతం) విడుదల చేస్తూ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. పవన్ అడిగిందే తడవుగా కేంద్రమంత్రులు ఏపీ రాష్ట్ర ప్రయోజనాలు నెరవేర్చడం శుభపరిణామం. ఈక్రమంలో పవన్ కళ్యాణ్ చొరవను అభినందిస్తూ సర్వత్రా హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# బంగాళాఖాతంలో తుఫాన్

**అమరావతి :** నైరుతి బంగాళాఖాతంలో కొనసాగుతున్న తీవ్ర వాయుగుండం ఉత్తర వాయవ్య దిశగా గంటకు 12 కి.మీ వేగంతో కదులుతూ ట్రింకోమలీకి తూర్పుగా 110 కిలోమీటర్లు, నాగపట్నానికి ఆగ్నేయంగా 350 కిలోమీటర్లు, పుదుచ్చేరికి ఆగ్నేయంగా 450 కిలోమీటర్లు, చెన్నైకి ఆగ్నేయంగా 500 కిలోమీటర్ల దూరంలో కేంద్రీకృతమైందని విశాఖ వాతావరణ శాఖ తుపాను హెచ్చరిక కేంద్రం తెలిపింది. ఇది బుధవారం సాయంత్రం తుపాను (ఫెంగల్)గా బలపడింది. దీంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని పలు జిల్లాలకు రెడ్ అలెర్ట్ జారీ చేశారు అధికారులు. ఫెంగల్ తుపాను శ్రీలంక తీరాన్ని దాటి తమిళనాడు తీరం వైపుకు కదిలే అవకాశముంది.

ఈ నెల 30న దక్షిణ తమిళనాడు, శ్రీలంక మధ్యలో తీరం దాటే అవకాశాలు ఉన్నాయని, ఆ తర్వాత బలహీనపడి తీవ్ర వాయుగుండంగా మారనున్నట్లు వాతావరణ శాఖ వెల్లడించింది. దీని ప్రభావంతో దక్షిణ కోస్తా ప్రాంతంలో పలు చోట్ల గురు, శుక్ర, శనివారాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు, రాయలసీమలో అక్కడక్కడా భారీ వర్షాలు కురిసే అవకాశముంది. మిగిలిన ప్రాంతాల్లో తేలికపాటి నుండి మోస్తరు వర్షాలు విస్తారంగా పడతాయని వెల్లడించింది.

ముఖ్యంగా నెల్లూరు, తిరుపతి జిల్లాలో తుపాను ప్రభావం ఎక్కువగా ఉంటుందని వాతావరణ శాఖ అధికారులు హెచ్చరించారు. తుపాను కారణంగా విశాఖపట్నం, మచిలీపట్నం, నిజాంపట్నం, కృష్ణపట్నం పోర్టుల్లో ఒకటో నంబర్ ప్రమాద హెచ్చరిక.. కాకినాడ, గంగవరం పోర్టుల్లో సిగ్నల్ 4తో ఒకటో నంబర్ ప్రమాద హెచ్చరిక జారీ చేశారు. మరో వైపు నెల్లూరు, చిత్తూరు, అన్నమయ్య జిల్లా రాయచోటి కలెక్టరేట్‌లలో ప్రత్యేక కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటు చేశారు.

మత్స్యకారులు ఎవరూ డిసెంబర్ 3 వరకూ వేటకు వెళ్లొద్దని అధికారులు హెచ్చరించారు. ఫెంగల్ తుపాను దూసుకుకొస్తున్న నేపథ్యంలో రైతులు అప్రమత్తంగా ఉండాలని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ రోణంకి కూర్మనాథ్ సూచించారు. వరి కోతలు, ఇతర వ్యవసాయ పనుల్లో రైతులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. పంట పొలాల్లో నిలిచే అదనపు నీరు వీలైనంత త్వరగా బయటకు పోయేలా రైతులు ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. పండించిన ధాన్యాన్ని సురక్షిత ప్రదేశాలకు తరలించుకోవాలని తెలిపారు.

# ఫుడ్ పాయిజన్‌లో కుట్రకోణం

**హైదరాబాద్ :** రాష్ట్రంలో వరుసగా వెలుగుచూస్తున్న ఫుడ్ పాయిజన్ ఘటనల వెనుక భారీ కుట్ర కోణం ఉందని మంత్రి సీతక్క అన్నారు. నేడు సచివాలయంలో ఆమె మీడియాతో మాట్లాడుతూ.. కుట్ర వెనక ఎవరున్నారు అనేది త్వరలో బయట పెడతామని చెప్పారు.

కుట్ర దారులు వెనక అధికారులు ఉంటే ఉద్యోగాలు తీసేస్తామన్నారు. రాజకీయ పార్టీ నేతల కుట్ర ఉందని తమకు అనుమాన ఉందని అన్నారు సీతక్క. విచారణలో వారి భాగస్వామ్యం ఉందని తేలిస్తే అరెస్ట్ లు తప్పవన్నారు..

**ఇథనాల్ పరిశ్రమకు అనుమతి ఇచ్చింది బిఆర్ ఎస్ పార్టీనే..**

నిర్మల్ జిల్లా దిలావర్ పూర్‌లో పరిశ్రమకు అనుమతి ఇచ్చిందే బీఆర్ఎస్ అని సీతక్క చెప్పారు.. బీఆర్ఎస్, బీజేపీలు ప్రజల అభిప్రాయాలు కూడా తీసుకోకుండా 2023 అనుమతి ఇచ్చాయని ఆరోపించారు.. కడప వాళ్లకు కంపెనీకి ఇచ్చింది కెటిఆర్ నని అంటూ అన్నీ వివరాలు త్వరలో బయటపెడతాం' అని స్పష్టంచేశారు. ఈ పరిశ్రమ ఏర్పాటుపై కేటీఆర్ నిస్సిగ్గుగా తమపై నిందలు వేస్తున్నారని మండిపడ్డారు . కంపెనీ డైరెక్టర్‌గా మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ తనయుడు తలసాని సాయి కిరణ్ వ్యవహరించారన్నారు.

ఈ ఫ్యాక్టరీలో తలసాని వియ్యకుండు మరో భాగస్వామిగా ఉన్నాడన్నారు.. ఎక్కడెక్కడో తిరుగుడు ఎందుకు అంటూ కెటిఆర్ ను ప్రశ్నించారు సీతక్క. దిలావర్ పూర్ రండి.. ప్రజల మధ్య తేల్చుకుందాం రమ్మంటూ కెటిఆర్ కు సవాల్ విసిరారు.. .చిల్లర రాజకీయాలు డ్రామాలు ఆపడంటూ హితవు పలికారు.

# గ్యాస్ ఎక్కువగా వస్తుందా..?

## - అయితే ఈ చిట్కాలను పాటించండి..!



వెనుక నుంచి గ్యాస్ రిలీజ్ చేయడం అన్నది సహజంగానే అందరికీ జరుగుతూ ఉంటుంది. అయితే కొన్ని సార్లు పలు కారణాల వల్ల గ్యాస్ ట్రబుల్ సమస్య చాలా ఇబ్బందులకు గురి చేస్తుంది. అపాన వాయువు మరీ అతిగా రిలీజ్ అవుతుంది. దీంతో నలుగురిలో ఉన్నప్పుడు తీవ్ర ఇబ్బందులు పడతారు. అయితే గ్యాస్ సమస్య ఇలా తీవ్రంగా వచ్చేందుకు అనేక కారణాలు ఉంటాయి. వేళ తప్పించి భోజనం చేయడం, అతిగా ఆహారం తినడం, అజీర్తి, కడుపు ఉబ్బరం, శీతల పానీయాలను లేదా చల్లని పానీయాలను అధికంగా తాగడం, టీ, కాఫీలను అధికంగా తాగడం, పప్పు దినుసులను, నట్స్, డ్రై ఫ్రూట్స్‌ను అతిగా తీసుకోవడం, ఆందోళన, ఒత్తిడి..

వంటి కారణాల వల్ల గ్యాస్ సమస్య వస్తుంటుంది. అయితే ఇందుకు ఇంగ్లిష్ మెడిసిన్లను వాడాల్సిన పనిలేదు. మన ఇంట్లో ఉండే సహజసిద్ధమైన పదార్థాలతోనే ఈ సమస్య నుంచి బయట పడవచ్చు. ఇందుకు ఏం చేయాలో ఇప్పుడు తెలుసుకుందాం.

**అల్లం..** సాధారణంగా అందరి ఇళ్లలోనూ అల్లం ఉంటుంది. అల్లాన్ని తీసుకోవడం వల్ల గ్యాస్ సమస్య నుంచి ఉపశమనం లభిస్తుంది. జీర్ణ సమస్యలను తగ్గించడంలో అల్లం అద్భుతంగా పనిచేస్తుంది. భోజనం చేసే ముందు ఒక టీస్పూన్ అల్లం రసం సేవిస్తుండాలి. లేదా అల్లాన్ని నీటిలో వేసి మరిగించి ఆ నీళ్లను తాగవచ్చు. దీంతో గ్యాస్ ఉత్పత్తి తగ్గుతుంది. పొట్టలో ఉండే అసౌకర్యం తొలగిపోతుంది. తిన్న ఆహారం కూడా సరిగ్గా జీర్ణమవుతుంది. అజీర్తి, మలబద్దకం, కడుపు ఉబ్బరం, కడుపులో మంట వంటి సమస్యలు ఉండవు.

గ్యాస్ ట్రబుల్ సమస్యతో బాధపడుతున్నవారికి పెప్పర్‌మింట్ టీ కూడా అద్భుతమైన ఆప్షన్ అని చెప్పవచ్చు. పెప్పర్‌మింట్ టీని పుదీనా ఆకులతో తయారు చేస్తారు. అందువల్ల ఈ హెర్బల్ టీని తాగితే జీర్ణ వ్యవస్థ పనితీరు మెరుగు పడుతుంది. పుదీనాలో యాంటీ స్పాస్మోడిక్ గుణాలు ఉంటాయి. అందువల్ల పెప్పర్‌మింట్ టీని తాగితే జీర్ణవ్యవస్థలో ఉండే అసౌకర్యం తొలగిపోతుంది. అలాగే జీర్ణవ్యవస్థలో ట్రాప్ అయి ఉన్న గ్యాస్ కూడా బయటకు వస్తుంది. గ్యాస్ ట్రబుల్ సమస్య నుంచి ఉపశమనం లభిస్తుంది.

**సోంపు గింజలు..** కడుపు ఉబ్బరం, గ్యాస్ సమస్యను తగ్గించడంలో సోంపు గింజలు కూడా అద్భుతంగానే పనిచేస్తాయి. సోంపు గింజలను నేరుగా తినవచ్చు లేదా వీటిని నీటిలో మరిగించి ఆ నీళ్లను తాగవచ్చు. ఇక రాత్రిపూట సోంపు గింజలను నీటిలో వేసి నానబెట్టి మరుసటి రోజు ఉదయం ఆ నీళ్లను తాగవచ్చు. ఇలా ఏ చిట్కా పాటించినా కూడా సమస్య నుంచి ఉపశమనం లభిస్తుంది. సోంపు గింజలను భోజనం చేసిన అనంతరం నమిలితే ఎంతగానో ఉపయోగం ఉంటుంది. తిన్న ఆహారం సరిగ్గా జీర్ణమవుతుంది. గ్యాస్ ఉత్పత్తి అవదు. జీర్ణవ్యవస్థలో ఉండే అసౌకర్యం కూడా పోతుంది.

**యాపిల్ సైడర్ వెనిగర్..** యాపిల్ సైడర్ వెనిగర్‌ను తీసుకోవడం వల్ల మనకు ఎన్నో అద్భుతమైన ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయి. ముఖ్యంగా దీని వల్ల జీర్ణ సమస్యల నుంచి బయట పడవచ్చు. ఒక గ్లాస్ నీటిలో పావు టీస్పూన్ యాపిల్ సైడర్ వెనిగర్ కలిపి భోజనం చేసే ముందు సేవించాలి. ఇలా తీసుకుంటుంటే గ్యాస్ ట్రబుల్ తగ్గిపోతుంది.

ఇలా పలు రకాల చిట్కాలను పాటించడం వల్ల గ్యాస్ ట్రబుల్ సమస్య నుంచి సులభంగా విముక్తి పొందవచ్చు. జీర్ణవ్యవస్థ పనితీరు సైతం మెరుగు పడుతుంది.

# ఏముందీ గర్వకారణం.. నిత్యం వాయిదాలతోనే సభా సమరం

లోక్‌సభలో సేమ్ సీన్ రిపీట్ అయ్యింది. దాంతో స్పీకర్ సభను రేపటికి వాయిదా వేశారు..

**కొత్త సభ్యుల ప్రమాణ స్వీకారం...**

ఇవాళ ఉదయం లోక్‌సభ ప్రారంభం కాగానే ఇటీవల జరిగిన ఉప ఎన్నికల్లో కొత్తగా ఎన్నికైన ఎంపీలు ప్రమాణస్వీకారాలు చేశారు. వాయనాడ్ ఎంపీగా కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకురాలు ప్రియాంకాగాంధీ వాద్రా, నాందేడ్ ఎంపీగా రవీంద్ర వసంత్‌రావు చవాన్ ప్రమాణం చేశారు. లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లా వారితో ప్రమాణస్వీకారం చేయించారు.

# తమ్ముడి కర్మక్రియల్లో చంద్రబాబు



**నారావారిపల్లె:** ముఖ్యమంత్రి చంద్రబాబు తమ్ముడు నారా రామ్మూర్తినాయుడు కర్మక్రియలు నారావారిపల్లెలో పూర్తయ్యాయి. ఈ కార్యక్రమానికి చంద్రబాబు, నారా లోకేశ్, కుటుంబసభ్యులు, ఏపీ మంత్రులు అచ్చెన్నాయుడు, నిమ్మల రామానాయుడు, అనగాని సత్యప్రసాద్, టీడీపీ నేతలు, కార్యకర్తలు హాజరయ్యారు. రామ్మూర్తినాయుడు కుమారుడు, సినీ నటుడు నారా రోహిత్ కర్మక్రియలను నిర్వహించారు. ఈనెల 16వ తేదీన రామ్మూర్తి నాయుడు మృతి చెందారు. గుండె సంబంధిత సమస్యలతో ఇబ్బంది పడుతున్న ఆయన హైదరాబాద్‌లోని ఆసుపత్రిలో చికిత్స పొందుతూ గుండెపోటుకు గురయ్యారు. దీంతో ఆయన ఆరోగ్య పరిస్థితి విషమించి కన్నుమూశారు.

# శ్రీవారి సన్నిధిలో మంత్రి ఆనం

**తిరుమల :** తిరుమల శ్రీవారిని ఏపీ దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి దర్శించుకున్నారు. ఇవాళ ఉదయం విఐపి విరామ సమయంలో కుటుంబ సభ్యులతో కలసి స్వామి వారి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శనానంతరం రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం అందించగా... ఆలయ అధికారులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేసి పట్టువస్త్రంతో సత్కరించారు.

ఆలయం వెలుపల మంత్రి మీడియాతో మాట్లాడుతూ... తిరుమలలో ఎలాంటి వివాదం లేకుండా సామాన్య భక్తులకు దర్శన భాగ్యం కల్పించేలా టీటీడీ చర్యలు తీసుకుంటుందన్నారు. ప్రసాదాల తయారీ ఉన్నతంగా, నాణ్యతగా ఉన్నాయన్నారు. పాలకమండలి చాలాబాగా పనిచేస్తుందని భక్తులు కొనియాడుతున్నారని తెలిపారు. గతంలో కంప్లైంట్ బుక్ లేదని.. ప్రస్తుత పాలకమండలి కంప్లైంట్ బుక్ తీసుకొచ్చారని అన్నారు. ముఖ్యమంత్రి ఆలోచన విధానాన్ని నడిపించే విధంగా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

నైవేద్య సమర్పణలో కూడా ఎలాంటి తప్పిదాలు జరుగకుండా ప్రత్యేక దృష్టి సారించామన్నారు. నాలుగు మాసాల్లోనే చాలా మార్పు వచ్చిందన్నారు. భవిష్యత్ లో ప్రతి మాసం తిరుమలకు వచ్చి సౌకర్యాలను పర్యవేక్షిస్తామని తెలియజేశారు. దూపదీప నైవేద్య కార్యక్రమాన్ని 10వేల రూపాయలకు పెంచి అన్ని ఆలయాలకు ఇవ్వనున్నామన్నారు.

మొదటి విడతలో 5400 ఆలయాలను రెన్యువల్ చేశామని చెప్పిన ఆయన.కొత్త ఆలయాలకు సైతం ఇవ్వడానికి చర్యలు తీసుకుంటూ వస్తున్నామన్నారు.ట్రస్టీన్ని పూర్తయ్యాక ఇతర ఆలయాలకు దూపదీప నైవేద్యాలకు నిధులు మంజూరు చేస్తామని తెలిపారు. తిరుమల వైభవాన్ని విశ్వవ్యాప్తం చేయడానికే మఠాలకు తిరుమలలో స్థలాలు కేటాయింపు చేసినట్లు చెప్పారు. గత ఐదేళ్ల కాలంలో ఈ అంశాన్ని పట్టించుకునే వారే లేకపోయారని కొత్త పాలకమండలి ఈ పీఠాలు, మఠాలపై దృష్టి పెట్టారని, వ్యాపార ధోరణిలో పనిచేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

# ప్రియాంక గాంధీ అను నేను..

**న్యూఢిల్లీ :** వయానాడ్ నుంచి ఎంపీగా గెలిచిన ప్రియాంక గాంధీ లోక్‌సభలో గురువారం ప్రమాణస్వీకారం చేశారు. స్పీకర్ ఓం బిర్లా ఆమెతో ప్రమాణస్వీకారం చేయించారు. ఇటీవల జరిగిన ఎన్నికల్లో ప్రియాంక భారీ విజయం సాధించారు. తన సమీప అభ్యర్థిపై ఏకంగా 4,10,931 ఓట్ల మెజార్టీతో గెలిచారు. ఈ ఏడాది జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో రాహుల్‌గాంధీ 3.64 లక్షల ఓట్ల మెజార్టీతో గెలవగా.. ఆయన రికార్డును ప్రియాంక బ్రేక్ చేశారు. వయనాడ్ నుంచి మొదటిసారి లోక్‌సభ స్థానం నుంచి పోటీ చేసిన ప్రియాంక భారీ మెజార్టీతో గెలవడంతో కాంగ్రెస్ శ్రేణులు సంబరాలు చేసుకున్నారు.ఈ సందర్భంగా ప్రియాంక తన గెలుపుపై ఎక్స్ వేదికగా స్పందించారు. ప్రజలు తనపై చూపించిన విశ్వాసంపై ఆనందం వ్యక్తం చేశారు. ఈ విజయాన్ని ప్రజల విజయంగా అభివర్ణించారు. పార్లమెంటులో మీ తరఫున తన గళాన్ని విప్పుతానని పేర్కొన్నారు. తన ప్రచారం కోసం పనిచేసిన యూడీఎఫ్‌లోని సహచరులు, కేరళలోని కాంగ్రెన్ నేతలు, కార్యకర్తలందరికీ ధన్యవాదాలు తెలిపారు. తల్లి సోనియా గాంధీ, భర్త రాబర్ట్ వద్రా ఇచ్చిన సపోర్ట్ మర్చిపోలేనిదని కొనియాడారు.ఏడాది జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో వయనాడ్, రాయ్‌బరేలీ నుంచి రాహుల్ గాంధీ విజయం సాధించారు. ఆ తర్వాత ఆయన వయనాడ్ స్థానాన్ని వదులుకోవడంతో అక్కడ ఉప ఎన్నికల అనివార్యమైంది. ఆ స్థానం నుంచి ప్రియాంక మొదటిసారిగా ఎంపీగా పోటీ విజయం సాధించారు. మరోవైపు ఈ ఎన్నికల్లో రాయ్‌బరేలీ నుంచి పోటీ చేయకూడదని నిర్ణయించుకున్న సోనియా గాంధీ ఆ తర్వాత రాజ్యసభకు ఎన్నికయ్యారు. దీంతో ఇప్పుడు సోనియా గాంధీతో పాటు.. కొడుకు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ పార్లమెంటులో కనిపించనున్నారు.

## రైతులకు పంగనామాలు పెట్టినందుకా విజయోత్సవాలు

# కాంగ్రెస్ సర్కార్ పాలనపై కెటిఆర్ ఆగ్రహం

- ప్రజాపాలన ఉత్సవాలపై కెటిఆర్ ఆగ్రహం
- సిగ్గు లేదా జీడిగింజా అంటే..
- నల్లగున్న నాకేం సిగ్గు అన్నదంట అనేచందంగా కాంగ్రెస్ పాలన
- ఒక వైపు రైతుల భరోసాకు టోకరా
- మరో వైపు దిలావర్ పూర్ లో దమనకాండ
- రామన్నపేటలో రావణకాష్టం
- ఇక లగచర్లలో అల్లుడి కోసం గిరిజనుల జైళ్ల పాలు అబద్దానికి అంగీ, లాగు తొడిగితే అది కాంగ్రెస్ సర్కార్
- ట్విట్టర్ వేదికగా రేవంత్ సర్కార్‌కు కెటిఆర్ చురకలు

**హైదరాబాద్:** విజయోత్సవాలు దేనికి చేస్తున్నారని సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రశ్నించారు. సిగ్గు లేదా జీడిగింజా అంటే.. నల్లగున్న నాకేం సిగ్గు అన్నదంట అనేచందంగా కాంగ్రెస్ సర్కార్ తీరు ఉందని ఫైరయ్యారు. రైతు భరోసాకు ఎగనామం పెట్టి, రుణమాఫీ పేరుతో పంగనామాలు పెట్టారని, పంటల కొనుగోళ్లకు శఠగోపం పెట్టి, ధాన్యానికి క్వింటాలుకు రూ.500 బోనస్ ఎగ్గొట్టిందని ఆరోపించారు. దిలావర్‌పూర్‌లో దమనకాండ సృష్టించి, రామన్నపేటను రావణకాష్టం చేసి లగచర్ల రైతులను జైలుపాలు చేసి అల్లుడి కళ్లలో ఆనందం చూసినందుకా అని నిలదీశారు. అబద్దానికి అంగీ, లాగు తొడిగితే అది కాంగ్రెస్ సర్కార్ అంటూ ఎక్స్ వేదికగా విమర్శించారు.

'సిగ్గు లేదా జీడిగింజా అంటే-నల్లగున్న నాకేం సిగ్గు అన్నదంట!

రైతుభరోసాకు ఎగనామం పెట్టి-రుణమాఫీ పేరుతో పంగనామాలు పెట్టి పంటల కొనుగోళ్లకు శఠగోపం పెట్టి-ధాన్యానికి క్వింటాలుకు రూ.500 బోనస్ ఎగ్గొట్టి దిలావర్ పూర్ లో దమనకాండ సృష్టించి-రామన్నపేటను రావణకాష్టం చేసి-లగచర్ల రైతులను జైలుపాలు చేసి అల్లుడి కళ్ళలో ఆనందం చూసినందుకా?

రైతు పండుగలా ?

పండుగలు మీకు-పస్తులు రైతులకు చెప్పింది బారాణ-చేసింది చారాణకల్లాల్లో ధాన్యం పోసి

కళ్లల్లో వత్తులు వేసుకొని కొనుగోళ్ల కోసం ఎదురుచూస్తున్న రైతులు నిబంధనల పేరుతో కొర్రీలు పెట్టి కొనుగోళ్లు చేపట్టకపోవడంతో అడ్డికి పావుశేరు లెక్కన దళారులకు అమ్ముకుంటున్నారు.

అబద్దానికి అంగీ, లాగు తొడిగితే అది కాంగ్రెస్ సర్కార్‌దేనికి విజయోత్సవాలు ?

రైతును నిండా ముంచినందుకా ?

వ్యవసాయాన్ని ఆగం చేసినందుకా ? నీ గుడ్డిగుర్తులు, కాకిలెక్కలు, కల్లబొల్లి కబుర్లతో ఎల్లకాలం కాలం వెళ్లదీయలేవు జాగో తెలంగాణ జాగో' అంటూ కేటీఆర్ ట్వీట్ చేశారు.

# ఈ మూలికను తింటే 60 ఏళ్ల వృద్ధుడు కూడా 30 ఏళ్ల యువకుడిలా..!



పాత కాలం మనుషులు చాలా దృఢంగా ఉండేవారు. ఎవరికీ బీపీ, షుగర్, గుండె జబ్బులు లాంటి సమస్యలు పెద్దగా ఉండేవి కావు. కానీ ఈ రోజుల్లో అహారపు అలవాట్లు, ఉరుకులు, పరుగుల జీవనశైలి కారణంగా వయసుతో సంబంధం లేకుండా చాలామంది వ్యాధుల బారిన పడుతున్నారు. కొంతమంది ఎప్పుడూ నీరసంగా ఉంటారు. ఏ పని చేసినా ఊరికినే అలసిపోతారు. అలాంటి సమస్యకు ఒక సహజ మూలికతో చెక్ పెట్టవచ్చు. ఆ మూలికను తింటే 60 ఏళ్ల వృద్ధుడు కూడా 30 ఏళ్ల యువకుడిలా యంగ్ అండ్ ఎనర్జిటిక్‌గా మారుతారు. మరి ఆ మూలిక ఏంటో ఇప్పుడు తెలుసుకుందాం..గోండ్ కటిర ..!

ఇది సహజసిద్ధంగా లభ్యమయ్యే ఒక ఆయుర్వేద మూలిక. శారీరక బలహీనతతో బాధపడుతున్న వారికి ఈ మూలిక చక్కటి పరిష్కారం చూపుతుంది. ఆయుర్వేదంలో ఈ మూలికకు ఎంతో ప్రాధాన్యం ఉంది. ఇది ఎముకలను పటిష్టం చేస్తుంది. మొత్తం శరీరాన్ని ఆరోగ్యంగా, దృఢంగా మారుస్తుంది. నిద్రలేమి సమస్యతో బాధపడే వారికి కూడా చక్కటి ఫలితాన్ని ఇస్తుంది. ఈ 'గోండ్ కటిర' మూలికను తింటే నిద్ర చక్కగా పడుతుంది.

ఇది గ్రామీణ ప్రాంతాల్లో అయితే సహజంగా లభిస్తుంది. పట్టణాల్లో అయితే స్థానిక మార్కెట్లు లేదా ఆయుర్వేద మెడికల్ దుకాణాల్లో దొరుకుతుంది. గోండ్ కటిర అనేది గమ్‌లా కనిపించే ఒక సహజమైన పదార్థం. ఈ పదార్థం లోకోవీడ్ అనే ఒక రకమైన మొక్క నుంచి వస్తుంది. చూసేందుకు పసుపు రంగులో కనిపిస్తుంది. పటిక బెల్లంలా ఉంటుంది.

అమెజాన్ వంటి ఈ-కామర్స్ ప్లాట్‌ఫామ్స్‌లో కూడా గోండ్ కటిరను కొనుగోలు చేయవచ్చు.ఈ ఆయుర్వేద ఔషధంలో చలువచేసే గుణాలు కూడా ఉంటాయి. నీటిలో నానబెట్టినప్పుడు గోండ్ కటిర జెల్లీలా మారుతుంది. ఈ జెల్లీ శరీరంలోని నీటి శాతాన్ని పెంచి, అధిక చెమటను తగ్గిస్తుంది. సమ్మర్ డ్రింక్స్‌లో కూడా గోండ్ కటిరను యాడ్ చేసుకోవచ్చు. ఇది చర్మ ఆరోగ్యానికి కూడా మంచిది. వృద్ధాప్య ఛాయలు, ముఖంపై మచ్చలు, డల్ స్కిన్ తదితర సమస్యలను ఇది తగ్గించగలదు. మలబద్ధకం, అతిసారం వంటి సమస్యలకు కూడా ఇది మంచి పరిష్కారం.

గోండ్ కటిరను తీసుకుంటే రోగ నిరోధక శక్తి కూడా రెట్టింపు అవుతుంది. వ్యాధులు దరిచేరకుండా ఉంటాయి. గోండ్ కటిరను రాత్రంతా లేదా కనీసం నాలుగు గంటలపాటు నీళ్లలో నానబెట్టాలి. దాంతో తెల్లటి జెల్లీలా మారుతుంది. ఈ జెల్లీని నిమ్మరసం, చక్కెర, జీలకర్ర పొడి, ఉప్పు, మిరియాలు, పుదీనా లాంటి వాటిలో కలుపుకొని తినవచ్చు. నానబెట్టిన గోండ్ కటిరను ఫ్రెష్ వెజిటెబుల్ సలాడ్స్‌లో కలుపుకుని కూడా తినవచ్చు.

గోండ్ కటిర జెల్లీని ఫేస్ మాస్క్‌లా కూడా వాడవచ్చు. రోజూ గోండ్ కటిర తింటే శారీరక బలహీనత సైతం తగ్గుతుంది. ఎంతో ఉత్సాహంగా ఉంటారు. ఈ గోండ్ కటిర సహజమైన ఎనర్జీ బూస్టర్‌లా పనిచేస్తూ మొత్తం శరీరాన్ని ఎనర్జిటిక్‌గా మారుస్తుంది. అయితే ఈ గోండ్ కటిరను వాడే ముందు ఆయుర్వేద వైద్యులను సంప్రదించడం మంచిది.

# ఇది రైతు ప్రభుత్వం రైతుల సంక్షేమమే ప్రధాన ధ్యేయం

## - మార్కెట్ కమిటీ చైర్మన్



**ముధోల్ (మన వెలుగు) నవంబర్ 28 :**ఇది రైతుల ప్రభుత్వమని, రైతుల సంక్షేమం కొరకే పని చేస్తుందని మార్కెట్ కమిటీ చైర్మన్ షిందే ఆనందరావు పటేల్ అన్నారు.దిలావర్పూర్ విత్తనాలు కంపెనీకి అనుమతి 7 జులై 2023లో టిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో వచ్చింది. మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ కుమారుడు తలసాని సాయికిరణ్ యాదవ్ డైరెక్టర్గా ఉన్న కంపెనీకి కేసీఆర్ అనుమతిని ఇచ్చారు. అప్పుడు డిజాస్టర్ రెస్పాన్స్ డిపార్ట్మెంట్ నుంచి పర్మిషన్ కూడా వారు తీసుకోవడం జరిగింది. కానీ టిఆర్ఎస్ పార్టీ వారు బట్ట కాల్చి మీద వేస్తున్నట్టు చేస్తున్నారు. ఫ్యాక్టరీకి అనుమతినిచ్చింది బిఆర్ఎస్ ప్రభుత్వమే అయినా గాని రైతులను రెచ్చగొట్టి ఆందోళన బాట చేసే విధంగా ప్రేరేపిం చడం దిక్కుమాలిన చర్యగా అభివర్ణించారు.ఈ సంద ర్భంగా భైంసా మార్కెట్ కమిటీ చైర్మన్ పటేల్ మాట్లా డుతూ.. ఆ ఫ్యాక్టరీ కి అనుమతి ఇచ్చింది టీఆర్ఎస్ ప్రభుత్వమేనని మళ్లీ రైతులను రెచ్చగొట్టి ప్రభుత్వాన్ని బదనాం చేయడం ఎంతవరకు సమంజసం అని ఆయన ప్రశ్నించారు కాంగ్రెస్ పార్టీ రైతుల పట్ల పూర్తి చిత్తశుద్ధి ఉందని అందుకే పూర్వపరాలు పరిశీలించి రైతుల పక్షాన నిర్ణయము తీసుకుంటామని రైతుల యొక్క నిర్ణయానికి శిరసావా ఇస్తామని ప్రభుత్వ హామీ ఇచ్చిందని తెలిపారు. టిఆర్ఎస్ ప్రభుత్వం గతంలో రైతులకు సంకెళ్లు వేసి, జైల్లో పెట్టినటువంటి ఘటనలు చాలానే ఉన్నాయని ఆయన గుర్తు చేశారు. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులు కార్యాలయం లో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేయడం జరిగింది.ఈ కార్య క్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మురళి గౌడ్, మైసేకర్ సాయిలు, అహ్మద్ సాబ్, యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు ఆలూరు ప్రశాంత్, సయ్యద్ అల హాష్మీ, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు నడుమిశెట్టి భూమన్న, సాయినాథ్ పటేల్, మౌలా సాబ్, రామ్నాథ్ నాయక్, అహ్మద్ ఖాన సాబ్, ఖదీర్, అబ్బులాల,భగవాన్ పటేల్, గంగాధర్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.

# విజయోత్సవ వేడుకలకు వెళ్లిన రైతులు



**నారాయణ పేట ప్రతినిధి (మన వెలుగు) నవంబర్ 28 :**ప్రజా ప్రభుత్వం మొదటి సంవత్సర విజయోత్సవ వేడుకల్లో భాగంగా అమిస్తాపూర్, మహబూబ్నగర్ లో రాష్ట్ర రైతుల పండుగ నిర్వహిస్తున్నారు, ఈ కార్యక్రమం లో వ్యవసాయ అనుబంధ రంగాలకు సంబంచిన నూతన వ్యవసాయ పద్ధతులు, వ్యవసాయ యాంత్రీకరణ పనిముట్లు, ఎరువులు, పురుగుమందులు, విత్తనాలపై అవగాహన కల్పించేందుకు 150 స్టాళ్లు ఏర్పాటు చెయ్యడం జరిగిందని. ఈ కార్యక్రమం 28, 29, 30 తేదీలలో జరుగుతుందని. గురువారం కోస్గి గుండుమల్ మండలాలకు చెందిన రైతు సోదరులను ఈ వ్యవసాయ ప్రదర్శనకు తీసుకెళ్లడం జరుగుతుందని ఈ కార్యక్రమం లో గుండుమల్ మరియు కోస్గి మండలాల వ్యవసాయ అధికారులు మరియు 100 మంది రైతులు హాజరు అయ్యారు. 30 న ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి ఈ కార్యక్రమంలో పాల్గొంటారు. రైతులు కోస్గి మరియు గుండుమల్ మండలాల నుండి అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయగలరని వ్యవసాయ శాఖ తరుపున రైతులను క్లస్టర్ ఏ ఈ ఓ,వినోద్ కుమార్,మరియు ఏ ఓ రామకృష్ణ కోరారు.

# పోలీసులు ప్రజలతో మమేకమై పని చేయాలి



**నిర్మల్ ప్రతినిధి (మన వెలుగు) నవంబర్ 28 :**పోలీసులు ప్రజలతో మామేకమై పనిచేయాలని నిర్మల్ డీఎస్పీ రంగారెడ్డి సూచించారు గురువారం మధ్యాహ్నం ఖానాపూర్ పట్టణంలో పోలీస్ స్టేషన్ ఆకస్మికంగా తనిఖీ చేశారు ఈ సందర్భంగా పలు రికార్డులను పరిశీలించి పోలీసులకు సూచించనలు చేశారు సహజ పరిరక్షణ కోసమే పోలీసులు పనిచేస్తున్నారని వారితో మామేకమై పోలీసులు పనిచేయాలని చూపించారు ఈ కార్యక్రమంలో ఖానాపూర్ సిఐ సైదర్ రావు ,ఎస్సై రాహుల్ గాయకోడ్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

# మహాత్మ జ్యోతిబాపూలే ఆశయ సాధనకు కృషి చేయాలి



**నిర్మల్ ప్రతినిధి (మన వెలుగు) నవంబర్ 28 :** మహాత్మ జ్యోతిబాపూలే ఆశయాలను సాధించామని టిఆర్ఎస్ ఖానాపూర్ నియోజకవర్గం ఇంచార్జ్ జాన్సన్ నాయక్ అన్నారు మహాత్మా జ్యోతిబాపూలే వర్ధన్ జర్నీ పురస్కరించుకొని గురువారం మధ్యాహ్నం ఖానాపూర్ పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో టిఆర్ఎస్ నాయకులతో కలిసి ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు సమాజం లో విద్య చైతన్యాన్ని తీసుకొచ్చిన మహనీయుడు మహాత్మ జ్యోతిబాపులే అని అన్నారు

# మెగా జాబ్ మేళను యువత సద్వినియోగం చేసుకోవాలి

## - జిల్లా ఎస్పీ అశోక్ కుమార్



**జగిత్యాల బ్యూరో (మన వెలుగు) నవంబర్ 28 :**ప్రైవేట్, కార్పొరేట్ కంపెనీ రంగంలో ఉపాధి, ఉద్యోగ అవకాశాల్ని కల్పించేందుకు డిసెంబర్ 11వ తేదీన ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు జిల్లా పోలీస్ కార్యాలయంలో మెగా జాబ్ మేలను జిల్లా పోలీసుల ఆద్వర్యంలో నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎస్పీ తెలిపారు.ఈ జాబ్ మేళాకు సంబంధించిన పోస్టర్ ను జిల్లా పోలీస్ ప్రదాన కార్యాలయంలో ఎస్పీ ఆవిష్క రించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... నిరుద్యోగ యువతీ యువకులను ప్రోత్సహించాలని ఉద్దేశంతోనే పోలీస్ శాఖ వారి ఆద్వర్యంలో నిర్వహించడం జరుగు తుందని. 50 వరకు ప్రైవేట్ కార్పొరేట్ కంపెనీలు రానున్న ఈ జాబ్ మేళా ద్వారా సుమారు 2000 మంది నిరుద్యోగు లకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తారని తెలిపారు. ప్రముఖ కంపెనీలకు చెందిన ప్రతినిధులు హాజరై ఇంటర్వ్యూలను నిర్వహించడం జరుగుతుందని చెప్పారు. ఇంటర్వ్యూల అనంతరం నియామక పత్రాలు అందజేస్తారని ఉత్సాహవంతులైన యువతీ, యువకులు ఈ జాబ్ మరియు వీసా మేళా ను సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.అర్హులైన యువతీ యువకులు పూర్తి వివరాలను ఖ్యూవార్ కోడ్ ద్వారా స్వయంగా సమర్పించి పేరు నమోదు చేసుకోవాలని సూచించారు. ఏమైనా సందేహాలు ఉంటే సంబంధిత పోలీస్ స్టేషన్ లో సంప్రదించాలని తెలిపారు.ఈ కార్యక్ర మంలో అధిక సంఖ్యలో పాల్గొని అవకాశాన్ని సద్వినియో గం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ భీమ్‌రావు,డిఎస్పిలు రవీంద్ర కుమార్, రఘుచందర్, రాములు,ఆర్ఐ కిరణ్ కుమార్ పాల్గొన్నారు.

# ప్రతి కేసులో క్వాలిటీ ఆఫ్ ఇన్వెస్టిగేషన్ ఉండాలి





**- పెండింగ్ కేసుల సంఖ్య తగ్గించేలా చర్యలు తీసుకోవాలి**

**- గంజాయి రవాణా, విక్రయాలపై ప్రత్యేక నిఘా ఉంచాలి**

**- ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా ధరించే నిబంధనను అమలు చేయాలి**

**-జిల్లా ఎస్పీ అశోక్ కుమార్**

**జగిత్యాల బ్యూరో (మన వెలుగు) నవంబర్ 28 :**నేర విచారణ, నేర నిరూపణ సమర్థవంతంగా చేయడం ద్వారానే నిందితులకు కోర్టు ద్వారా శిక్షలు పడే అవకాశం ఉంటుందని, చాలా రోజుల నుండి పెండింగ్లో ఉన్న కేసులపై ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తూ వాటిని త్వరితగతిన పరిష్కరించే విధంగా పోలీస్ అధికారులంతా పని చేయాలని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ సూచించారు గురువారం జిల్లా పోలీసు కార్యాలయంలో అదికారులతో నిర్వహించిన నేర సమీక్షా సమావేశంలో ఎస్పీ మాట్లాడు తూ.... ఇప్పటివరకు నమోదైన కేసులలో నాన్ గ్రేవ్ కేసులు, గ్రేవ్ కేసుల విషయంలో తీసుకోవలసిన చర్యలు గురించి అధికారులకు వివరించారు. జిల్లాల, రాష్ట్ర సరిహద్దుల నుండి వచ్చే గంజాయి సరఫరా చేసే మూలా లను, కీలక వ్యక్తులను గుర్తించి వారిపై కేసులు నమోదు చేసి అక్రమ రవాణా పకడ్బందీగా నియంత్రించాలన్నారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రతి రోజూ డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ లు, వాహన తనిఖీలు నిర్వహించాలని,బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించే ప్రాంతాల పై నిఘా ఉంచా లని వారి పై కేస్ లు నమోదు చేయాలని అన్నారు.రోడ్డు ప్రమాదాల నివారణకు సంబంధిత అధికారులతో కలిసి ప్రమాదాలు ఎక్కువగా జరుగు ప్రదేశాలను గుర్తించి వాటి నివారణకు సూచి బోర్డ్ లు ఫ్లెక్స్ లు ను ఏర్పాటు చేయాల ని సూచించారు. ప్రమాదాల నివారణలో భాగంగా ద్విచక్ర వాహనదారులు తప్పకుండా హెల్మెట్ ధరించే నిబంధనను అమలు చేయాలని సూచించారు.రౌడీ,హిస్టరీ షీట్స్ ఉన్న వారిపై నిరంతరం పర్యవేక్షణ ఉంచాలని ప్రజలను భయ భ్రాంతులకు గురి చేస్తూ చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సూచించా రు. విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన పోలీస్ అధికారులను మరియు సిబ్బందిని జిల్లా ఎస్పీ ప్రత్యేకం గా అభినందించి ప్రశంసా పత్రాలు అందజేశారు.ఈ సమావేశంలో అడిషనల్ ఎస్పీ భీమ్ రావు , డిఎస్పి లు రవీంద్ర కుమార్, రఘు చంధర్, రాములు, ఎస్బి, ఐటి కోర్ ఇన్స్పెక్టర్ లు ఆరిఫ్ అలీ ఖాన్, రఫీక్ ఖాన్, మరియు సి.ఐ లు రామ్ నరసింహారెడ్డి, రవి, నిరంజన్ రెడ్డి, కృష్ణ రెడ్డి, సురేష్ మరియు ఎస్.ఐ లు,డిసిఆర్బి, ఐటీ కోర్ సిబ్బంది పాల్గొన్నారు.

# సామాజిక అంశాలపై జిల్లా పోలీస్ కళ బృందం ద్వారా ప్రజలకు అవగాహన



**జగిత్యాల బ్యూరో (మన వెలుగు) నవంబర్ 28 :**జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు ఇబ్రహీంప ట్నం పోలీస్ స్టేషన్ పరిధిలోని బొమ్మల మేడిపల్లి గ్రామం లో పోలీస్ కళాబృందం వారు మూఢ నమ్మకాలు, ఆత్మ హత్యల నివారణ, రోడ్డు ప్రమాదాలు మరియు ట్రాఫిక్ నియమాలు, గల్ఫ్ ఏజెంట్ ల మోసాలు, సైబర్ మోసాలు, నివారణ పై అవగాహన, సీసీ కెమెరాల యొక్క ఆవశ్యకత గురించి ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమం భాగంగా ఎస్ఐ అనిల్ మాట్లాడుతూ.. ఈ మధ్యకాలంలో సైబర్ నేరాలు విపరీతంగా పెరుగుతున్నా యని, సైబర్ నేరగాళ్ల మాయ మాటలు నమ్మి మోసపో వద్దని, ఎవరైనా మోసపోయినట్టైతే 1930 నంబర్ కి పిర్యాదు చేయాలని,పోలీస్ స్టేషన్ పరిధిలో అన్ని గ్రామంలో సిసి కెమెరాలు ఏర్పాటు చేయడం జరుగు తుంది. దీని వల్ల గ్రామంలో ఏ సంఘటన జరిగిన వెంట నే తెలుస్తోంది అని తెలిపారు, సిసి కెమెరాలు ఏర్పాటు సహకరించలని గ్రామస్థులను కోరారు.తల్లిదండ్రులు పిల్లలను ఉన్నత చదువులు చదివించాలని అన్నారు. యువత చెడు వ్యసనాలకు అలవాటు పడకూడదని, ప్రభుత్వం ,పోలీస్ తరపున అన్ని విధాల సహాయహ కారులు ఉంటాయని అన్నారు. వాహన దారులు తాగి డ్రైవింగ్ చేయవద్దని, లైసెన్స్ లేకుండ వాహనాలు నడపవద్దని, వాహనాలు నడిపేటప్పుడు హెల్మెట్ ఆవ శ్యకత గురించి వివరించారు. గ్రామాల్లో అనుమానస్ప దంగా వ్యక్తులు కనపడితే తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ప్రజలకు వివరించారు. గ్రామంలో ఎలాంటి సమస్యలు వున్న పోలీస్ స్టేషన్ కు తెలియపరచాలని తెలిపారు. గ్రామంలో చిన్న చిన్న తగాదాలకు పోయి జీవితం నాశనము చేసుకొవద్దని, నేరరహిత గ్రామాలుగ చేయడానికి ప్రజలు కృషి చేయాలనీ సూచించారు. మంత్రాలు తత్రాలు ముడనమ్మకాలు నమ్మవద్దని, గ్రామాల్లో ఏ సమ్యస వున్న వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్ లో తెలుపాలన్నారు,లేదా 100 నెంబర్ కు ఫోన్ చేస్తే నిమిషాల్లో పోలీసులు తమ వద్దకు వస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ అనిల్ మరియు పోలీసు సిబ్బంది, పోలీస్ కళా బృందం సభ్యులు మరియు గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కాలనీలో నెలకొన్న సమస్యలకు శాశ్వత పరిష్కార చర్యలు తీసుకుంటాం



**శేర్లింగంపల్లి (మన వెలుగు) నవంబర్ 28 :** శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని నవోదయ కాలనీ వాసుల విజ్ఞప్తి మేరకు కాలనీ వాసులు తో సమావేశమై ఎక్కడ ఉన్నా సమస్యలు అడిగి తెలుసుకునీ నెలకొన్న సమస్యలపై సత్వరమే పరిష్కరిం చే విధంగా చర్యలు తీసుకోవటం జరుగుతుందని పీఏసీ చైర్మన్, శేరిలింగంపల్లి శాసన సభ్యులు ఆరెకపూడి గాంధీ, గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా తమ కాలనీలో ఎన్నాళు ్లగానో ఉన్న డ్రైనేజీకి అవుట్ లెట్ సమస్య చర్యలు తీసుకోవాలని పీఏసీ చైర్మన్, శేరిలింగంపల్లి శాసన సభ్యులు ఆరెకపూడి గాంధీని కార్పొరేటర్ గంగాధర్ రెడ్డిని కోరగా వారు తక్ష ణమే స్పందించి అక్కడే ఉన్న అధికారులకు ఆయా సమస్యల పరిష్కారానికి తీసుకోవలసిన చర్యలపై అధికారులతో చర్చించారు. డ్రైనేజీకి అవుట్ లెట్ ను ఏర్పాటుచేసి, డ్రైనేజీ కాలువలు నిర్మించాలని, అందుకు కావలసిన ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. ప్రతిపాదనలు సిద్ధం కాగానే నిధులు మంజూరు చేయించి త్వరగా పూర్తి చేసి ప్రజల కష్టాలు తీరుస్తామని తెలిపారు.ఈ సందర్భంగా గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ మాట్లాడుతూ పెరుగుతున్న జనాభా దృశ్య భూగర్భ డ్రెయినేజీ పైప్ లైన్ దయా పెంచి లెవల్స్ తో అనుసంధానం చేస్తూ ఒక్క కాలనీ నుండి మరొక కాలనీ కి మధ్యన ఇబ్బందులు తల్లెత్తకుండ పనులు ప్రణాళిక బద్దంగా అన్ని కాలనీలకు దశలవారీగా మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని అన్నారు. ఇప్పటికే డివిజన్ పరిధిలో అనేక సమస్యలను పరిష్కరించామని, ఇంకా ఏ సమస్యలు ఉన్న పరిష్కరిస్తామని ప్రజలు తమపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటామని కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో డీఈ విశాలాక్షి, జలమండలి మేనేజర్ అభిషేక్ రెడ్డి నరేంద్ర రెడ్డి,నవోదయ కాలని అధ్యక్షులు వేంకటేశ్వర రావు,నవోదయ కాలని వాసులు,సీనియర్ నాయకులు స్థానిక నేతలు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ



**కూకట్పల్లి (మన వెలుగు) నవంబర్ 29 :**కూకట్పల్లి నియోజక వర్గం లోని వివిధ డివిజన్ లకు చెందిన గణపతి–బేగంపేట్, దేవి పార్వతి– కేపిహెచ్బి, పురుషోత్తం రెడ్డి–కూకట్పల్లి, కుటుంబాలకు చెందిన లబ్ధిదారులకు 1, లక్షల 52,500 విలువైన ముఖ్యమంత్రి సహాయ నిది చెక్కులను కూకట్పల్లి నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ బాలనగర్ కార్యాలయం లో , గురువారం రోజున నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ చేతుల మీదుగా లబ్ధిదారులకు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ సీఎం రిలీఫ్ ఫండ్ పథకం పేదలకు బడుగు బలహీన వర్గాలకు ఆశా జ్యోతిలా ఉపయోగపడుతుందని కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో లక్ష్మయ్య, ప్రకాష్ ముదిరాజ్, సుధాకర్ రెడ్డి, అస్లాం, పిలై అరుణ్, బాలరాజు, కృష్ణ, అరుణ్, పర్వేజ్ , నరేందర్, శివ, రావుస్, రమాదేవి తదితరులు పాల్గొన్నారు

# పశు గర్భకోశ వ్యాధులపై రైతులకు అవగాహన



**ములుగు ప్రతినిధి( మన వెలుగు) నవంబర్ 28 :**పశువులకు సంక్రమించే గర్భకోశ వ్యాధులపై రైతులు అవగాహన కలిగి ఉండాలని ఉమ్మడి వరంగల్ జిల్లా ఈఓ డి ఎల్ డి ఏ వైద్యులు రఘుబాబు తెలిపారు. ఏటూరు నాగారం మండలంలోని రామన్నగూడెం గ్రామంలో గురువారం పశుగణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరాన్ని జిల్లా పశు వైద్యాధి కారి కొమురయ్య మరియు ఎటునాగారం ఏడి డాక్టర్ వెంకటేశ్వరలు అధ్యక్షతన నిర్వహించారు. ఉచిత చికిత్స శిబిరంలో ఉమ్మడి వరంగల్ జిల్లా వైద్యులు రఘుబాబు తో పాటు జిల్లా వైద్యులు పవన్ కుమార్ రెడ్డి, రాజశేఖర్, శ్రీకాంత్, శ్రీనివాస్, నరసింహ, హరీష్ లు పాల్గొని రైతులకు పూర్తి అవగాహన కల్పించారు. అనంతరం 125 గేదెలకు గర్భకోశ చికిత్స నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. 45 దూడలకు నట్టల నివారణ మందుల ను తాగించారు. ఈ కార్యక్రమంలో గోపాలమిత్ర సూప ర్వైజర్ ఐలుమల్లు స్థానిక గోపాల మిత్ర వలస శ్రీనివాస్ తోపాటు ఆయా గ్రామాలకు చెందిన గోపాలమిత్రాలు శతకోటి వినోద్ కుమార్, భూక్య వెంకన్న, వాసంపల్లి నరేందర్, సాంబయ్య తో పాటు గ్రామ రైతులు పెద్దలు పాల్గొన్నారు.

# సిపిఎం పార్టీ జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

**- మండల కార్యదర్శి సోమ మల్లారెడ్డి**

**ములుగు ప్రతినిధి( మన వెలుగు) నవంబర్ 28 :**సిపిఎం పార్టీ జిల్లా మహాసభలు డిసెంబర్ 6 ,7 తారీకుల్లో ఎటునాగారం మండల కేంద్రంలో నిర్వహించనున్నట్లు సిపిఎం పార్టీ మండల కార్యదర్శి సోమ మల్లారెడ్డి తెలిపారు. గురువారం సిపిఎం పార్టీ మండల కమిటీ సమావేశం అంబాల మురళి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా మల్లారెడ్డి హాజరై మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలపై బారాలు వేస్తూ కార్పొరేట్ సంస్థలకు ప్రతినిధులుగా పనిచేస్తున్నా యని ఆయన ధ్వజమెత్తారు . నిత్యవసర ధరలు ఆకాశాన్ని అంటాయని అన్నారు . సామాన్య ప్రజలు బ్రతకడమే భారంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు . దేశంలో నిరుద్యోగం పేదరికం పెరుగుతుందని రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర రాక రైతులు అప్పుల పాలై ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని అన్నారు . ములుగు జిల్లాలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో రైతులు కూలీలు విద్యార్థులు యువజనలు మహిళలు నిరుద్యోగుల సమస్యల పరిష్కారం కోసం ఉద్యమించాల్సిన అవసరం ఉందని అందుకోసం ములుగు జిల్లా సిపిఎం పార్టీ మహాసభలు ఎటునాగారం మండల కేంద్రంలో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ మహాసభలకు సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ హాజరవుతున్నారని ఆయన అన్నారు. జిల్లా నలమూరు నుండి 400 మంది ప్రతినిధులు పాల్గొంటారని తెలిపారు . డిసెంబర్ ఆరవ తారీఖున భారీ బహిరంగ సభ ఉంటుందని పేర్కొన్నారు .ఈ మహాసభల విజయవంతానికి అన్ని వర్గాల ప్రజలు మద్దతు



ఇవ్వాలని అదేవిధంగా ఆర్థిక హార్దిక సహాయ సహకారాలు అందించాలని కోరారు .ఈ సమావేశంలో మండల కమిటీ సభ్యులు గొంది రాజేష్, కడారి నాగరాజు, ఎస్డి అంజాద్ మంచాల కవిత, గుండు రామస్వామి, గుండు లేనిన్, కాప కోటేశ్వరరావు. సప్పిడి ఆది రెడ్డి, సదానందం ,వంక నాగేష్ ,కొటె కృష్ణారావు, జి ఐలయ్య, సామ చంద్రారెడ్డి ఖ్యాతం సూర్యనారాయణ, కందుల రాజేశ్వరి, ఎం రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జనవిజ్ఞాన జిల్లా చెకుముకి సైన్స్ సంబురాలు

**ములుగు ప్రతినిధి (మన వెలుగు) నవంబర్ 28 :**జెవివి రాష్ట్ర కార్యదర్శి కొండా చెంచయ్య ముఖ్య అతిథి గా ములుగు జిల్లా అధ్యక్షులు కలకొట్ల నరేష్ రెడ్డి హాజరై కార్యక్రమం ను ప్రారంభించారు.జిల్లా లోని అన్ని మండలం ల నుండి విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొండ చెంచయ్య మాట్లాడుతూ విద్యార్థులు శాస్త్రీయ వైఖరుల ను పెంపొందించేలా జానవిజ్ఞాన వేదిక ఇలాంటి కార్యక్రమం నిర్వహిస్తుందని పేర్కొన్నారు. అనంతరం చెకుముకి టాలెంట్ టెస్ట్ అనేక రౌండ్ లలో నిర్వహించి రాష్ట్ర స్థాయికి ఎంపిక చేశారు. రాష్ట్ర స్థాయికి ఎంపికయి నా వారిలో జిల్లా పరిషత్ పాఠశాల విభాగం నుండి పస్రా నాగారం స్కూల్ ప్రైవేట్ పాఠశాల ల విభాగం లో సేంట్ మేరీ స్కూల్ పస్రా రెసిడెన్సీయల్ స్కూల్ విభాగం నుండి ఎమ్ జె పి వెంకటాపూర్ (ములుగు ) తెలుగు మీడియా విభాగం నుండి నల్లగుంట పాఠశాలలు ఆదిలాబాద్ లో జరిగే రాష్ట్ర స్థాయి చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్ కు ఎన్నికయ్యాయి.తరువాత డాక్టర్ వరప్రసాద్ చేతుల మీదుగా విజేతలకు బహుమతి ప్రధానం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ వరప్రసాద్ మాట్లాడుతూ. విద్యార్థులు శాస్త్రీయ అవగాహనా కల్గి ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమం లో ఏటూరునాగారం లోని ప్రముఖ వైద్యుడు వరప్రసాద్ రావు జె వివి ములుగు జిల్లా అధ్యక్షులు కోయ్యడ మల్లయ్య, ప్రధాన కార్యదర్శి గడ్డి శ్రీనివాస్, గౌరవ అధ్యక్షులు కలకొట్ల నరేష్ రెడ్డి, చెకుముకి జిల్లా కన్వినర్ పల్లె నాగరాజు, కో కన్వినర్ పోడేం సమ్మయ్య, పత్రీ కిరణ్ జె వివి కోశాధికారి నాగేందర్ సంస్కృతిక శాఖ కన్వినర్ రేలా విజయ్ మహిళా సమతా



విభాగం కన్వినర్ యమున, రజిత కన్నాయిగూడెం ఏం ఈ ఓ శ్రీనివాస్లు, ఏటూరునాగారం హెచ్ ఎమ్ వాసం సాంబశివరావు ఎస్ ఎఫ్ ఐ జిల్లా బాద్యుడు రవి డి వై ఎఫ్ ఐ జిల్లా బాద్యుడు ప్రవీణ్ మరియు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# తెలంగాణలో బిజెపి అధికారంలోకి రావడానికి జిల్లా మొదటి స్థానంలో ఉంటుంది

**జిల్లా బిజెపి అధ్యక్షులు అంజుకుమార్ రెడ్డి**

**ముధోల్ (మన వెలుగు) నవంబర్ 28 :**తెలంగాణలో బిజెపి అధికారంలోకి రావడానికి నిర్మల్ జిల్లా మొదటి స్థానంలో ఉంటుందని బిజెపి జిల్లా అధ్యక్షులు అంజు కుమార్ రెడ్డి తెలిపారు.గురువారం జిల్లా కేంద్రంలోని బిజెపి పార్టీ కార్యాలయంలో పార్టీ జిల్లా సంస్థ గత ప్రాథమిక సభ్యత్వం నమోదు పరిశీలన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా అంజు కుమార్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో నిర్దేశించిన ప్రాథమిక సభ్యత్వ నమోదు ప్రక్రియ పూర్తయి,సభ్యత్వ పరిశీలన చేయడం జరిగిందని,పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాని కి విశేష స్పందన లభించిందని తెలిపారు.జిల్లాలో యువత,ప్రజలు బిజెపి పార్టీ వైపు ఉన్నారని,బూత్ స్థాయిలో పార్టీని పటిష్టం చేసేందుకు బూత్ కమిటీలు నిర్వహించడం జరుగుతుందని, అనంతరం మండల కమిటీలు,జిల్లా కమిటీలు ఏర్పాటు చేయడం జరుగు తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు అయ్యన్న భూమయ్య,రావులరామ్ నాథ్, మెడిసెమ్మ రాజు,రాచకొండ సాగర్ కమల్ నయన్,సుష్మ,రవి పాండే, నారాయణరెడ్డి,జుట్టుఅశోక్,రమేష్, సుమన్ తదితరులు పాల్గొన్నారు



# మధ్యాహ్న భోజనం పట్ల తగు జాగ్రత్తలు తీసుకోవాలి

**- జిల్లా విద్యాశాఖాధికారి**

**అదిలాబాద్ ప్రతినిధి (మన వెలుగు) నవంబర్ 28 :**ఆదిలాబాద్ పట్టణ కేంద్రంలోని పలు ప్రభుత్వ పాఠశాలలను ఆకస్మికంగా సందర్శించడం జరిగింది. ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆర్పిఎల్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల తెలుగు మరియు ఉర్దూ మీడియం ఆర్పిఎల్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఉర్దూ మీడియం పిట్టల వాడ మరియు ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల హమీద్పుర లను సందర్శించడం జరిగింది.ఈ సందర్భంగా ఆయా పాఠశా లలో విద్యార్థుల హాజరు శాతం మరియు విద్యార్థుల పఠనా సామర్థ్యాలను పరీక్షించడంతోపాటు మధ్యాహ్నం అమలు విధానాన్ని ప్రత్యేకంగా పరిశీలించడం జరిగింది. ఇందులో భాగంగా ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆర్పిఎల్ నందు విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం భుజించడం జరిగింది. ఇటీవల మధ్యాహ్న భోజనం అమలులో అక్కడక్కడ కొన్ని దురదృష్టకర సంఘటనలు జరుగుతున్నందున మధ్యాహ్న భోజన సరుకులను శుభ్రం పరచడంలో గాని వంట పాత్రలు శుభ్రంగా ఉంచడంలో గాని వంటగది మరియు పరిసరాలు శుభ్రంగా ఉంచడంలో గాని విద్యార్థులు భోజనానికి ముందు చేతులు శుభ్రంగా కడుక్కోవడంలో గాని తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయా పాఠశాలల మధ్యాహ్న భోజన ఏజెన్సీలు పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులకు సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సెక్టోరల్ అధికారి జే నారాయణ మరియు పాఠశాలలో ప్రధానోపా ధ్యాయులు పాల్గొన్నారు.



# జిల్లా కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన నూతన టీఎన్జీవో కార్యవర్గం



**ఆదిలాబాద్ ప్రతినిధి (మన వెలుగు) నవంబర్ 28 :**తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం అదిలాబాద్ జిల్లా శాఖ నూతన కార్యవర్గం ఎన్నికైన సందర్భంగా జిల్లా కలెక్టర్ రాజర్షి షా ను టిజిఓ నూతన కార్యవర్గం మర్యాద పూర్వకంగా కలిశారు. అధ్యక్షులు కే శివకుమార్ కార్యదర్శి రామారావు రాథోడ్ ఇతర కార్యవర్గ సభ్యులు కలెక్టర్ రాజర్షిషా ను పూల మొక్క, శాలువాతో సన్మానించారు. కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను అమలు చేయడంలో జిల్లా గెజిటెడ్ అధికారులు ముందుండాలని సూచించారు. గెజిటెడ్ అధికారుల సమస్యలను పరిష్కరించడానికి తాను ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని పేర్కొన్నారు. జిల్లా అధ్యక్షులు శివకుమార్ సంఘానికి జిల్లా కేంద్రంలో స్థలం కేటాయించాలని కలెక్టర్ ను కోరారు. గత పార్లమెంటు ఎన్నికల్లో విధులు నిర్వహించిన సెక్టోరియల్ అధికారుల పారితోషికము విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు. కలెక్టర్ సానుకూలంగా స్పందించారు. కలెక్టర్ ని కలిసిన బృందంలో గౌరవ సలహాదారు రాజేందర్ దేశ్ పాండే , కోశాధికారి రొడ్డ శ్రీనివాస్, సంఘ బాధ్యులు అరుణ, సిడాం వామన్ రావు, అనిల్, రజనీకాంత్ రెడ్డి, రడాపు సంతోష్ కుమార్, శ్రీనివాస రెడ్డి, ధర్మేందర్ సింగ్, భగత్ రమేశ్, రాజేశ్, ప్రవీణ్, సరోజ తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మ జ్యోతిబాపూలే ఆశయ సాధనకు కృషి చేయాలి



**నిర్మల్ ప్రతినిధి (మన వెలుగు) నవంబర్ 28 :** మహాత్మ జ్యోతిబాపూలే ఆశయాలను సాధించామని టిఆర్ఎస్ ఖానాపూర్ నియోజకవర్గం ఇంచార్జ్ జాన్సన్ నాయక్ అన్నారు మహాత్మా జ్యోతిబాపూలే వర్ధన్ జర్నీ పురస్కరించుకొని గురువారం మధ్యాహ్నం ఖానాపూర్ పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో టిఆర్ఎస్ నాయకులతో కలిసి ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు సమాజం లో విద్య చైతన్యాన్ని తీసుకొచ్చిన మహనీయుడు మహాత్మ జ్యోతిబాపులే అని అన్నారు

## ఘనంగా అయ్యప్ప స్వామి పడిపూజ కార్యక్రమం



**శేర్లింగంపల్లి (మన వెలుగు) నవంబర్ 28 :** మాదాపూర్ డివిజన్, ఖానామేట్ గ్రామంలో నిర్వహించిన అయ్యప్ప స్వామి పడిపూజ కార్యక్రమం లో నిర్వాహకులు ఆహ్వానం మేరకు మాదాపూర్ కంటేస్టెడ్ కార్పొరేటర్ రాధాకృష్ణ యాదవ్ తో కలిసి ముఖ్య అతిథిగా హాజరై ఈ సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాలలో పాల్గొన్న బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, శేరిలింగంపల్లి ఇంఛార్జి రవికుమార్ యాదవ్, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అయ్యప్ప స్వామి దీక్షతో కొలవడం ద్వారా ఆపదలు తొలగి అష్టైశ్వర్యాలు, సుఖ సంతోషాలు, ఆయురారోగ్యాలు చేకూరుతాయన్నారు, శరణంటూ ఆశ్రయించిన వారిని కాపాడే దైవం హరిహరసుతుడు అయ్యప్ప అని అన్నారు. స్వామి వారి పడిపూజ మహెూత్సవంలో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. 41 రోజులు మండలం పాటు ఎంతో భక్తి శ్రద్ధలతో,ఎన్నో నియమాలతో నిర్వర్తించే ఈ అయ్యప్ప దీక్షను చెప్పట్టి నిత్య పూజలు, ధ్యానాలతో ఆ స్వామి వారి కృప కటాక్షాలు ఉంటాయన్నారు, ఈ కార్యక్రమంలో నరసింహ యాదవ్, మహేష్ యాదవ్, ప్రవీణ్, శ్రీనివాస్ , యాదగిరి, నాగేష్, వెంకటేష్, అర్జున్, శశాంక్, నరేష్ , అయ్యప్ప స్వాములు, స్థానిక కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

## ఆస్పత్రి నిర్మాణ పనులను వెంటనే చేపట్టాలి



**ముధోల్ (మన వెలుగు) నవంబర్ 28 :**నియోజకవర్గ కేంద్రమైన ముధోల్ లోని ప్రభుత్వ ఆస్పత్రి నూతన భవన నిర్మాణాన్ని వెంటనే చెప్పట్టాలని ముధోల్ మాజీ ఎమ్మెల్యే విఠల్ రేడ్డి గురువారం హైదరాబాద్ లో సెక్రటేరియట్ లో రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహను కలిసి విన్నవించారు. ముధోల్ లో ఆస్పత్రి నూతన భవన నిర్మాణానికి పనులు త్వరితగతిలో చేయాలని ఆదేశాలు ఇవ్వాలని మంత్రిని కోరారు. దీనికి కావాల్సిన నిధులు కూడా మంజూరు చేయాలని మంత్రికి విన్నవించారు. దీనిపై మంత్రి సానుకూలంగా స్పందించి న్నట్లు మాజీ ఎమ్మెల్యే విఠల్ రేడ్డి తెలిపారు.

### ద్విచక్ర వాహనం అదుపుతప్పి వ్యక్తి మృతి



**ముధోల్ (మన వెలుగు) నవంబర్ 28 :**రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందిన ఘటన లోకేశ్వరం మండలంలో చోటు చేసుకుంది గురువారం ఎస్సై అశోక్ వివరాల ప్రకారం గోడిశెర గ్రామానికి చెందిన దండేకర్ ఆనంద్ రావు గురువారం పని నిమిత్తం ద్విచక్ర వాహనం పై నందిపేట్ వెళ్లి తిరిగి వస్తుండగా పంచగుడి గ్రామం వద్ద రోడ్డు పై ఆరబోసిన ధాన్యం కప్పలను ఢీకొని కిందపడి అక్కడికక్కడే మృతి చెందాయినట్లు తెలిపారు భార్య చంద్రకళ ఫిర్యాదుతో కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు

## ఎడిటోరియల్

# ట్రంప్ విజయం వెనక..



ప్రపంచంలో అత్యంత శక్తివంతమైన, సంపన్నమైన దేశానికి పచ్చి మితవాది, రిపబ్లికన్ పార్టీకి చెందిన డొనాల్డ్ ట్రంప్ మళ్లీ అధ్యక్షుడిగా ఎన్నికయ్యాడు.. ఎలక్టొరల్ కాలేజీలో మొత్తం 538 ఎలక్టొర్ ఓట్లకు గాను 312 ఓట్లు గెలుచుకుని కమలా హారిస్‌పై ట్రంప్ పూర్తి ఆధిక్యాన్ని ప్రదర్శించాడు. ఎలక్టొరల్ కాలేజీ ఓట్లలోనే కాదు, పాపులర్ ఓట్లలో కూడా స్పష్టమైన ఆధిక్యత సాధించాడు. ఇది ట్రంప్ విజయం అనే దానికన్నా డెమొక్రాట్ల వైఫల్యం అంటే సముచితంగా ఉంటుందేమో!

అమెరికాలోని రెండు ప్రధాన పార్టీలో ఏ పార్టీ అధికారంలో ఉన్నా గుత్త పెట్టుబడిదారులు, బహుళజాతి కంపెనీలు, ఫైనాన్స్ పెట్టుబడి ప్రయోజనాలను కాపాడడమే ప్రధాన లక్ష్యంగా పనిచేస్తుంటాయి. డెమొక్రాట్ల కంటే రిపబ్లికన్ పార్టీ మరింత ప్రమాదకారి. నయా ఉదారవాద విధానాలు ఒక వైపు అనుసరిస్తూనే, మరో వైపు వాటిపై ప్రజల్లో వచ్చే అసంతృప్తిని పక్కదారి పట్టించేందుకు, ప్రజల మధ్య విభజన తీసుకొచ్చేందుకు విచ్ఛిన్నకర ఎజెండాను దూకుడుగా అమలు చేయడంలో రిపబ్లికన్ పార్టీ పేరుమోసింది. ట్రంప్ హయాంలో ఇది మరింతగా వెర్రితలలు వేస్తున్నది. శ్వేతజాతి దురహంకారం, కార్మిక వర్గ హక్కులపై దాడి, కలర్ పీపుల్, మహిళలు, ఎల్‌జిబిటిక్యూల పట్ల వివక్ష, మెడికేర్, సామాజిక భద్రత, మెడిక్ ఎయిడ్‌కు నిధుల కోత, కార్పొరేట్లపై పన్ను తగ్గింపు, పేదలకు ఉపయోగపడే పబ్లిక్ సర్వీసెస్‌పై వ్యయం కుదింపు వంటివి ట్రంప్–1 ప్రభుత్వం అమలు చేసింది. ఇప్పుడు ప్రాజెక్టు–2025 పేరుతో బిలియనీర్స్ ఎజెండాను మరింత పచ్చిగా అమలు చేసేందుకు ట్రంప్–2 ప్రభుత్వం సిద్ధమవుతోంది. .మరో వైపు ప్రపంచంపై అమెరికా ఆధిపత్యాన్ని కొనసాగించడం కోసం బైడెన్ చేసిన విఫలయత్నాన్నే ట్రంప్ మరింత దూకుడుగా కొనసాగించే అవకాశముంది. చైనాతో వాణిజ్య యుద్ధాన్ని మరింత తీవ్రతరం చేయడం, క్యూబాపై దశాబ్దాలుగా కొనసాగిస్తూ వస్తున్న ఆర్థిక దిగ్బంధనానికి మరిన్ని కోరలు తొడగడం, పాలస్తీనీయులను ఊచకోత కోస్తున్న యూదు దురహంకారి నెతన్యాహుకు పూర్తి దన్నుగా నిలవడం వంటివి ట్రంప్ కొత్త ఎజెండాలో కీలకమైనవి. మేక్ అమెరికా గ్రేట్ ఎగైన్', 'అమెరికా ఫస్ట్' వంటి ఆకర్షణీయమైన నినాదాల మాటున ఫాసిస్టు ఎజెండాను ట్రంప్ ముందుకు తెస్తున్నాడు. ప్రత్యక్షంగానో, పరోక్షంగానో శ్వేత జాతి దురహంకారాన్ని ప్రదర్శించడం, కమ్యూనిస్టు వ్యతిరేకత, ముస్లింలను టార్గెట్ చేసుకోవడం వంటి చర్యల ద్వారా ట్రంప్ తన ఫాసిస్టు స్వభావాన్ని ఇప్పటికే బయటపెట్టుకున్నాడు.

ఈ ఫాసిస్టు ఎజెండాకు ప్రత్యామ్నాయాన్ని చూపడంలో డెమొక్రాట్లు ఘోరంగా విఫలమయ్యారు. భారీగా పెరిగిన జీవన వ్యయం, ధరల పెరుగుదల, ఉద్యోగ అభద్రత, ఇవన్నీ అమెరికన్లను పట్టి పీడిస్తున్న సమస్యలు. వీటికి మూలమైన నయా ఉదారదవాద విధానాలను ఇరు పార్టీలు బలపరుస్తున్నాయి. కాబట్టి ఆ విధానాల్కట చర్చ జరగకుండా ఇతర అంశాలపైనే ఇరు పార్టీలు ఎక్కువగా వాదులాడుకున్నాయి. ట్రంప్ నిరంకుశత్వం, ఫాసిస్టు స్వభావం గురించి విమర్శిస్తూ, ప్రజాస్వామ్య పరిరక్షణకు తామే యోధులమన్నట్లుగా డెమొక్రాట్లు ప్రచారం చేయగా, అమెరికన్ల సకల దుస్థితికి బైడెన్ ప్రభుత్వ అసమర్థ నిర్వాకమే కారణమని ప్రతి సభలోనూ ట్రంప్ ఊదరగొట్టాడు.. నిరుద్యోగ సమస్య పెరిగిపోవడానికి లాటినోలు, ఆఫ్రో అమెకిన్లు, ఇతర దేశాల నుంచి వచ్చిన వలసవాదులే కారణమని నిందించాడు. తాను అధికారంలోకి వస్తే వారిని దేశం నుంచి వెళ్లగొడతానంటూ భావోద్వేగాలను రెచ్చగొట్టారు. డెమొక్రాట్లు దీనిని దీటుగా ఎదుర్కోడానికి బదులు ప్రజాస్వామ్యం గురించి నొక్కి చెప్పడానికే పరిమితమయ్యారు. హారిస్ ఉపాధ్యక్షురాలిగా ఉన్న ప్రభుత్వం అనుసరించిన విధానాలకు ఎన్నికల్లో ఆమె ఇచ్చిన హామీలకు ఎక్కడా పొంతన లేకపోవడంతో ప్రజలు ఆ పార్టీ పట్ల విశ్వాసం కోల్పోయారు.. డెమొక్రాట్లకు గట్టి మద్దతుగా ఉన్న రాష్ట్రాలు, దేశవ్యాప్తంగా ఉన్న మైనారిటీలు అరబ్, లాటినో, ఆఫ్రో %-% అమెరికన్లు, హిస్పానిక్ తదితర సెక్షన్లతోపాటు యువ ఓటర్లు డెమొక్రాట్ల పట్ల విముఖత చూపడానికి ఇదొక కారణం. ఈ ఎన్నికల్లో గుర్తించాల్సిన మరో ముఖ్యమైన అంశమేమిటంటే గత ఎన్నికలతో పోల్చితే ఈ సారి పోలింగ్ శాతం తగ్గడమే గాక, రెండు ప్రధాన పార్టీలకు పోలైన ఓట్లు కూడా తగ్గాయి. గత సారి కన్నా ట్రంప్‌కు 20 లక్షల ఓట్లు తగ్గగా,, డెమొక్రాట్లకు 13 నుంచి .14 మిలియన్ ఓట్లు తగ్గాయి.

# మహాత్మ జ్యోతిబాపూలే సిద్ధాంతాలను కొనసాగించాలి



### మెట్ పల్లి మెజిస్ట్రేట్ అరుణ్ కుమార్

**మెట్ పల్లి (మన వెలుగు) నవంబర్ 28 :**మెట్ పల్లి న్యాయవాదుల సంఘం ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిబాపూలే 134 వర్ధంతి ఘనంగా నివాళులు అర్పించ డం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మెజిస్ట్రే ట్ అరుణ్ కుమార్ పాల్గొని ఘనంగా నివాళులు అర్పించా రు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..మహాత్మ జ్యోతిబాపూలే దేశంలో మొట్టమొదటగా ప్రజలకు చదువు లు నేర్పించిన మహానుభావుడని అతని ఆశలను కొనసా గించాలని కోరారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు పుప్పాల లింబాద్రి న్యాయవాదులు వెంకట నరసయ్య వెంకటస్వామి రాజ్ మహమ్మద్ వెంకటేశ్వర్లు శ్రీనివాస్ దయాకర్ వర్మ ఆఫీస్ శంకర్ రెడ్డి లక్ష్మారెడ్డి మోహన్ రెడ్డి లక్ష్మణ్ రాజారాం మహేష్ నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

# బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి పూలే కృషి

**ముధోల్ (మన వెలుగు) నవంబర్ 28 :**బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి మహాత్మా జ్యోతిబాపూలే ఎనలేని కృషి చేశారని జ్యోతిబాపూలే కమిటీ సభ్యులు తాటివార్ రమేష్, దేవోజి భూమేష్ అన్నారు. గురువారం మండల కేంద్రమైన ముధోల్ లోని జ్యోతిబా పూలే చౌరస్తా వద్ద134 వ వర్ధంతిని సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళుల ర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహాత్మా జ్యోతి బాపూలే ఆదర్శప్రాయుడన్నారు. అణగారిన వర్గాల ప్రజలకు విద్యాబోధనలు చేసిన గొప్ప వ్యక్తని అన్నారు. దేశంలోనే మహాత్మని బిరుదు పొందిన ఒకే ఒక్కరు అన్నారు. ప్రతి ఒక్కరు ఆయన చూపిన అడుగుజాడల్లో నడవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఉపాధ్యాయులు సాయన్న, సిద్ధార్థ యూత్ అధ్యక్షులు ధమ్మపాల్, మాజీ ఉపసర్పంచ్ మోహన్ యాదవ్, విట్టొలి తాండ మాజీ సర్పంచ్ విజేష్, నాయకులు ఖలీద్ పటేల్, లవన్, వందేమాతరం, గడ్డెన్న, అమృత్, సునీల్, విజయ్, బాబా సాహెబ్ తదితరులున్నారు.



# ఇరుముడితో శబరికి పయనమైన అయ్యప్ప స్వాములు



**కూకట్ పల్లి (మన వెలుగు) నవంబర్ 28 :** నలభై ఒక్క రోజుల పాటు కఠిన నియమాలతో అయ్యప్ప దీక్షను పూర్తి చేసుకున్న అయ్యప్ప స్వాములు మణికంఠు ని దర్శనం కోసం శబరి యాత్రకు బయలుదే రారు. కూకట్ పల్లి వివేకానంద నగర్ లోని అయ్యప్ప స్వామి ఆలయం లో శబరిమల యాత్రకు బయలుదేరే అయ్యప్ప స్వాము లు ముందుగా అయ్యప్ప స్వామికి పూజలు నిర్వహించా రు. అనంతరం అయ్యప్ప స్వామి దేవస్థానం ప్రధాన అర్చకులు యోగేశ్వర శర్మ గురు స్వామి ఆధ్వర్యంలో అయ్యప్ప మాలాధారణ దీక్ష స్వాములకు ఇరుముడి కార్యక్రమాన్ని నిర్వహించారు. గురువారం ఇరుముడి కట్టుకున్న మలాదారుణదీక్ష స్వాములు గురు స్వామి శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో సన్నిధానం స్వాములు శ్రీధర్ గురుస్వామి, శ్రీకాంత్ గద స్వామి, కన్నె స్వాములు మల్లేష్ స్వామి, అనిల్ కుమార్ స్వామి లు అయ్యప్ప శబరి యాత్రకు బయలుదేరారు. అనంతరం ఇరుముడిని తలపై పెట్టి యాత్రను ప్రారంభించారు. ఇరుముడిని తలపై పెట్టుకున్న స్వాములు స్వామి శరణాలు చేస్తూ... ముందు కుసాగారు. కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి ఇరుముడి కార్యక్రమానికి హాజరై అయ్యప్ప స్వామి కృపకు పాత్రులయ్యారు. అనంతరం వీరికి భక్తులు, మహిళలు, బంధువులు మంగళహారతులతో ఘనంగా సాగనంపారు. ృాఝఅఅవస ఎఎ +ఝఅశ్రీ



## కబడ్డి పోటీలను ప్రారంభించిన ఎమ్మెల్యే

**ఆదిలాబాద్ ప్రతినిధి (మన వెలుగు) నవంబర్ 28 :**ఆదిలాబాద్ జిల్లా బోథ్ నియోజకవర్గ పరిధిలోని నేరడిగొండ మండలంలోని వడూరు ( వైడూర్య పురం) గ్రామంలో నిర్వహించిన వైడూర్య పురం కబ్బడి పోటీల కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొని పోటీలను ప్రారంభించారు అనంతరం క్రీడాకారులతో కలిసి కబ్బడి అడి అలరించారు వీరితో పాటు ఎంపీపీ రాథోడ్ సజాన్,ఉప సర్పంచ్ దేవేందర్ రెడ్డి, ఫ్యాక్స్ చైర్మన్ నానక్ సింగ్,సురేందర్, బాబులల్,మరియు వడూరు గ్రామ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు ఉన్నారు.



## మొరం తరలిస్తున్న వాహనం పట్టివేత

**ముధోల్ (మన వెలుగు) నవంబర్ 28 :**మండల కేంద్రమైన ముధోల్ లోని పో లీస్ స్టేషన్ వద్ద అక్రమంగా మొరం తరలిస్తున్న టిప్పర్ ను బుధవారం పట్టుకున్నట్లు సిఐ మల్లేష్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం వాహనాలు తనిఖీల్లో భాగంగా దేగం నుండి బాసర వైపు అక్రమంగా తరలిస్తున్న టిప్పర్ ను పట్టుకున్నట్లు పేర్కొన్నారు. పట్టుకున్న మొరం టిప్పర్ ను పోలీస్ స్టేషన్ తరలించారు. ప్రభుత్వ, ప్రైవేటు భూముల నుండి ఎలాంటి అనుమతులు లేకుండా మొరాన్ని తరలిస్తే కఠిన చర్యలు తప్పవని సిఐ హెచ్చరించారు.

# మణిపూర్ మంటలు చర్చలతోనే చల్లారాలి!

స్వల్ప విరామం అనంతరం మణిపూర్ మళ్లీ మండుతోంది. హింసాత్మక సంఘటనలకు సంబంధించిన సరికొత్త వార్తలు రాష్ట్రం అంతటి నుంచి వస్తున్నాయి. వివాదం పరిష్కారంలో వైఫల్యం పట్ల రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల పట్ల నిరసనోద్యమానికి ఈ దఫా విద్యార్థులు సారథ్యం వహిస్తున్నారు. ప్రస్తుతం జాతుల మధ్య సాగుతున్న దౌర్జన్యకాండను కట్టడి చేయడానికి మోహరించిన అదనపు కేంద్ర బలగాలను ఉపసంహరించాలని విద్యార్థి సంఘాలు కోరాయి. ఏడాదిన్నర పైగా ఘర్షణలు కొనసాగుతున్నా ప్రశాంత పరిస్థితుల పునరుద్ధరణలో ఆ బలగాలు విఫలమయ్యాయని సంఘాలు ఆరోపిస్తున్నాయి. ఉధృతమవుతున్న హింసాత్మక సంఘటనలు కారణంగా రాష్ట్రంలోని విద్యా సంస్థలను మూసివేయాలన్న ప్రభుత్వ నిర్ణయం, రాష్ట్ర 'ప్రాంతీయ, పరిపాలన సమగ్రత'ను పరిరక్షించాలన్న పిలుపు పట్ల వారు మణిపూర్ రాజ్‌భవన్ ముందు నిరసన ప్రదర్శన నిర్వహించారు.

ఇంఫాల్ లోయలో ముగ్గురు వ్యక్తులను బలిగొన్న ఇటీవలి డ్రోన్, క్షిపణి దాడుల నేపథ్యంలో నిరసన ప్రదర్శన జరిగింది. అయితే, ఆ దాడుల్లో డ్రోన్లను గానీ, రాకెట్లను గాని ఉపయోగించలేదని అసోం రైఫిల్స్ విశ్రాంత డిజి లెఫ్టినెంట్ జనరల్ పిసి నాయర్ ఇటీవల ఒక మీడియా ఇంటర్వ్యూలో చెప్పారు. ఆయన మణిపూర్ పోలీసులను 'మెయితీ పోలీసులు' గా కూడా అభివర్ణించారు. జాతుల మధ్య ఘర్షణలో వారు పక్షపాత వైఖరితో వ్యవహరిస్తున్నారని ఆయన సూచనప్రాయంగా తెలిపారు. మణిపూర్ పోలీస్ శాఖ దానిని ఖండించింది. డ్రోన్, హైటెక్ క్షిపణి దాడులు జరిగాయనేందుకు ఆధారాలు ఉన్నాయని పోలీస్ శాఖ తెలిపింది. డ్రోన్లను స్వాధీనం చేసుకున్నారు. మణిపూర్ పోలీసులపై వ్యాఖ్యలకు అసోం రైఫిల్స్ విశ్రాంత డిజిని మణిపూర్ పోలీస్ శాఖ తీవ్రంగా విమర్శించింది.

మెయితీ, కుకీ జో సమాజాల మధ్య జాతుల పరమైన చీలిక రాష్ట్రం జాతుల మధ్య తీవ్ర వైరుధ్యాలను సృష్టించింది. ఎవరైనా కుకీ అయినట్లయితే సదరు వ్యక్తి పోలీస్ అధికారి లేదా సైనికాధికారి లేదా రాజకీయ నాయకుడు అయినప్పటికీ బఫర్ జోన్ దాటి వెళ్లజాలడు. కుకీ జో తెగకు చెందిన మాజీ సైనికుడు లింఖొలాయ్ మాతె గత సెప్టెంబర్ 9 రాత్రి యాదృచ్ఛికంగా మెయితీ మెజారిటీ ప్రాంతంలోకి ప్రవేశించినప్పుడు అతనిని ఇంఫాల్ పశ్చిమ జిల్లాలో కొట్టి చంపారు. సంఘర్షణల సమయంలో మణిపూర్ పోలీస్, కేంద్ర బలగాల మధ్య ఆరోపణలు, ప్రత్యారోపణలు సర్వసాధారణంగా మారాయి.ఆ సమాజాల మధ్య అపనమ్మకం ఎంత గాఢంగా ఉంది అంటే భద్రత దళాలు, శాంతి భద్రతల పరిరక్షక సంస్థలు జాతుల పరంగా చీలిపోయాయనే ఆరోపణలు ఉన్నాయి. అటువంటి దౌర్జన్యకరం పరిస్థితిలో సంఘటిత కృషితో ప్రజల ప్రాణాలు, ఆస్తులు కాపాడి తీరవలసిన అవసరం భద్రత దళాలపై ఉన్నప్పుడు వారు పరస్పరం నిందించుకుంటున్నారు. పోలీసులు, భద్రత బలగాల మధ్య సమన్వయం లేమిని దుండగులు, సంఘ వ్యతిరేక శక్తులు అవకాశంగా తీసుకుంటున్నారు. జర్నలిస్టులు, మేధోవర్గాలు కూడా జాతులపరంగానే కాకుండా, సంఘర్షణపై తమ దృక్పథంలో కూడా మణిపూర్ వివాదంపై చీలిపోయారు. దానిపై విస్తృతంగా ప్రచారం సాగుతోంది. జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఎ) వంటి దర్యాప్తు సంస్థలు, ప్రభుత్వంతో కాల్పుల విరమణ, ఫ్రేమ్‌వర్క్ ఒప్పందంపై సంతకం చేసిన ఎన్ఎస్‌సిఎన్ ఐఎం వంటి తీవ్రవాద సంస్థలు ఆరోపణలు, ప్రత్యారోపణలు చేసుకుంటుండడం కూడా వేధిస్తోంది. రాష్ట్రంలో జాతుల మధ్య హింసాకాండను రేకెత్తించి, రాష్ట్రాన్ని అస్థిరపరచేందుకు మణిపూర్‌లోకి రెండు నిషిద్ధ మెయితీ సంస్థల చొరబాటుకు ఎన్ఎస్‌సిఎన్ ఐఎంలోని 'చైనా మయన్మార్ మాడ్యూల్' సాయం చేసిందని ఆరోపిస్తూ ఎన్ఐఎ ఒక చార్జిషీట్ దాఖలు చేసిందని 'ది హిందూ' ఈ ఏడాది మేలో ఒక వార్త రాసింది.

మరొక వైపు, మయన్మార్‌లోని మెయితీ విప్లవ వర్గాలపై పోరు సాగించేందుకు కుకీ తీవ్రవాద వర్గాలకు భారతీయ భద్రత బలగాలు సాయం చేస్తున్నాయని ఎన్ఎస్‌సిఎన్ఐఎం మే 15న ఆరోపించింది. కుకీ తీవ్రవాద వర్గాలకు లాజిస్టిక్ మద్దతు ఇస్తూ నాగాలకు వ్యతిరేకంగా రక్తపాతంతో కూడిన ఘర్షణలో పాల్గొనేందుకు అనుబంధ బలగాలుగా కుకీలను భారతీయ భద్రత దళాలు వినియోగించుకుంటున్నాయని కూడా ఎన్ఎస్‌సిఎన్ ఐఎం ఆరోపించింది. మణిపూర్‌లో హింసాకాండను అణచివేసి, శాంతి స్థాపన కృషిలో బీరేన్ సింగ్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైనప్పటికీ ఆ ప్రభుత్వంపై మోడీ ప్రభుత్వం సంపూర్ణ విశ్వాసం ప్రదర్శిస్తున్నప్పుడు కేంద్ర ప్రభుత్వ అజమాయిషీలోని భారతీయ భద్రత దళాలు కుకీ తీవ్రవాదులకు ఎందుకు సాయం చేస్తున్నాయి? మణిపూర్ హింసాకాండ వెనుక అనేక స్వప్రయోజక శక్తుల లోపాయికారీ పాత్ర ఉందని ఇది సూచిస్తోంది.ఈ వివాదంలో సంబంధిత సంస్థల పాత్రను స్పష్టంగా అర్థం చేసుకోవడానికి వాటిని వేరు చేసి చూడవలసి ఉంటుంది. వివిధ భౌగోళిక ప్రాంతాల మధ్య జనాభా విభజన, ఆధిపత్య భావంతో అధికారం కేంద్రీకరణ, ప్రాంతీయ పరిపాలన సమగ్రత అనే దానికి ముప్పు భావన, జాతుల గ్రూపుల్లో వివిధ మతపరమైన గుర్తింపుపై వ్యవస్థాగత లోపం ఆధారపడి ఉంది. మణిపూర్ జనాభాలో 51 శాతం మేర ఉన్న ప్రధానమైన హిందు వర్గం మెయితీలు రాష్ట్రంలో పది శాతం భూమిని మాత్రమే కలిగి ఉన్నారు. మరొక వైపు జనాభాలో 40 శాతం ఉన్న, చాలా వరకు క్రైస్తవులైన కుకీలు, నాగాలు 90 శాతం భూమిని ఆక్రమించుకుని ఉన్నారు. తమ సంఖ్య అధికంగా ఉన్న కారణంగా మెయితీలు శాసనసభలో భారీ ప్రాతినిధ్య వాటా కలిగి ఉన్నారు. అది మెయితీ ఆధిక్యవాదాన్ని ప్రోత్సహిస్తోంది. మెయితీ ముఖ్యమంత్రులు 1990 నుంచి రాష్ట్రాన్ని పాలిస్తున్నారు. అది కుకీలు, నాగాల్లో నిరసన పెరుగుదలకు దారి తీస్తోంది. రాజకీయ వ్యవస్థలో తమను చిన్నచూపు చూస్తున్నారని, తమకు తక్కువ ప్రాతినిధ్యం ఉంటున్నదని వారు భావిస్తున్నారు.మణిపూర్ బడ్జెట్, అభివృద్ధి కార్యక్రమాల్లో అత్యధిక భాగం మెయితీ ఆధిక్యంలోని ఇంఫాల్ లోయ లక్షంగా ఉంటున్నదని కూడా రాష్ట్రంలోని మైనారిటీలు పేర్కొంటున్నారు. మణిపూర్‌లో ఏళ్ల తరబడి సంఘర్షణలకు లక్షంగా నాగాలు ఉంటున్నారు. కుకీ జో సమాజం ఆ తరువాత ఆ సంఘర్షణ బరిలోకి ప్రవేశించింది. ఎన్ఎస్‌సిఎన్ ఐఎంతో భూభాగం పరిమితి లేకుండా కాల్పుల విరమణ ఒప్పందం కుదిరిన నేపథ్యంలో మణిపూర్‌లో ప్రాంతీయ, పరిపాలన పరిధికి డిమాండ్ తలెత్తింది. 2001లో ఎన్ఎస్‌సిఎన్ (ఐఎం)తో కాల్పుల విరమణ పొడిగింపు ఒప్పందంలో ఇతర అంశాలతో పాటు సరికొత్త క్లాజ్ : 'ఏ విధమైన భూభాగ పరిమితులు లేకుండా' అనేది చేర్చారు. ఇప్పుడు ఆ కాల్పుల విరమణ ఒప్పందం మణిపూర్ సహా నాగా నివాసిత ప్రాంతాలు అన్నిటికీ వర్తిస్తుంది.